"నా కుమార్తె పేరు పాపాయమ్మ, 20 సంవత్సరాలవి. ఆమె రెండు సంవత్సరాలనుండి మూర్ఛతో బాధపడుచుండెను. 10 డిగ్రీల జ్వరము వుండేది. మద్రాసు, తాళ్యగారాయనగర్, నాగేశ్వరరావుగారు నాకు కల్పచికిత్స పాంటరలెగ్యాత్ మందు ఇచ్చి పంచదారతోటి ఆమెకు జ్వరము రాకుండాపోయి, ఆరోగ్యంగా వున్నారు."

(సం.) కే. ఎం. రంగయ్యచెట్టి, ప్రొప్రయిటర్,
అన్నూరు ఖాదీ జనవత్, అన్నూర్.

12-10-43.

జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

Reg. No. M. 4479.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక 3 అణాలు

Founder : K. NAGESWARA RAO. WEEKLY EDITION.

Vol. 36. | Andhra Patrika Madras, Sunday, 23-1-44. స్వభానుసం॥ పుష్య బ॥ త్రయోదశి | No. 20.

వెయిన్ట్లకు
సప్లయి డిపార్టుమెంటు
ఆమోదించిన
ఆంధ్ర సంస్థ

JYOTHI PAINT PRODUCTS

జ్యోతి
వెయినట్ అండ్
వార్నిష్
ఇన్ డస్ట్రీస్
అంజకారై, మద్రాసు.

"రష్యను సేనలతో కలిసి పోరాడండి"

యుద్ధఖైదీలకు మాజీ హంగరీప్రధాని ఉద్బోధ

"ఆగ్నేయ యూరప్‌లో దేశభక్తుల ఏకోద్యమం అవశ్యకం"

లండను, జనవరి 22:—

రష్యను సైన్యములతో కలిసి రష్యాలోని హంగరీ యుద్ధఖైదీలు స్వచ్ఛందంగా శత్రువునెదిర్చిపోరాడడానికి సిద్ధపడి, హంగరీ దళములను రష్యనుల ఆయుధసన్నద్ధయి పరాకారంతో వెంటనే ఏర్పాటుచేసుకోవలెనని యు మాజీహంగరీ ప్రధానమంత్రి కౌంట్ మైకేల్ కారాలీ నేడు ప్రకటించెనని రాయిటర్ వ్యాఖ్యాత తెలియజేస్తున్నాడు.

యుద్ధఖైదీలకు కారాలీ పంపిన సందేశం ప్రతి నొకదానిని ఆయన రాయిటర్ సభ్యులకు అందజేసెను.

హంగరీజేతభక్తులు, జెకోస్లవాకియా, రుమేనియా, యుగోస్లావియా దేశాలలోని పాటిదేశభక్తబృందములతో కలిసి, రష్యనుబలములతో తిదితర మిత్రమండలి సైన్యములతో పరాకారం నెజపి పోరాడవలెనని మాజీ హంగరీ ప్రధాని సందేశంలో ప్రకటించెను.

మార్షల్ టిటో బృందములతో కలసి ఉమేనియనులు, తదితర ఆగ్నేయ యూరప్ దేశభక్తబృందములు కృషి చేయవలెనని కారాలీ అభిమతం.

ఆగ్నేయ యూరప్ పర్వతాలలో శత్రువు నెదిర్చి పోరుసల్పడానికి ఆగ్నేయ యూరప్ దేశభక్తబృందకూటమును ఏర్పరచవలెనని మాజీహంగరీప్రధాని ఉద్దేశం. హంగరీలోనే ప్రారంభంలో ఒక గెరిల్లా సైన్యం ఏర్పాటుకావలెనని ఆయన సూచించెను.

కవుంటు కెయానో భార్య మరణము

బెర్న్, జనవరి 22:—

మసులోనీ కుమార్తెయూన్న మరణదండన విధింపబడి కాల్చివేయబడిన కెయానోగారి భార్యయూన్న అని విద్లా మసులోనీ తన ముగ్గురు బిడ్డలతో స్విజర్లండులో దాగియున్నది. కాని, ఆమె అనుమతి నిర్బంధ ప్రవాసంలో తన ముగ్గురు బిడ్డలతో ఉన్నది.

లెనిన్‌గ్రాడ్ రంగంలో సంకులసమరం

మధ్యరష్యాలో సోవియట్ విజృంభణ

మాస్కో, జనవరి 22:—

కిరిషి-మాగా-లెనిన్‌గ్రాడ్ రైలుమార్గంలో పూర్తిగా శత్రుశక్తులను తుడిచివేయడమైనదని మాస్కో ప్రకటనలో వెల్లడించారు. నోవోగోరోడ్‌కు పశ్చిమాన అడవీ ప్రాంతంలో అక్కడక్కడ దాగివున్న శత్రుశేషాన్ని పోలియట్‌దళములు చుట్టివేస్తున్నవి. టాయికో రైల్వేస్టేషను రష్యాబలముల వశమైనది. మొత్తం వివిధకక్ష్యలలో కలిసి 45 జర్మను టాంకులు 18 శత్రు విమానములు నాశనమైనవి.

మాగాన్దద్ ఏర్పడిన సంకులాలనుండి లెనిన్‌గ్రాడుకు ఆగ్నేయమున 25 మైళ్ళ దూరంలో రష్యనుబలములు చొచ్చుకవెళ్లినవి. ఇందువల్ల, నీవానది ఒడ్డునవున్న జర్మనులకు రెండు వైపుల నిష్క్రమణ కమ్మినట్లయినది. టోస్నో వద్ద రష్యనులు జర్మనులను వెనుకకు తన్ని తరుముతున్నారు. లెనిన్‌గ్రాడ్ ఆగ్నేయాన టోస్నోవునికి జర్మనులు కోట్లసెంట శకటములను, ఆయుధములను వదలివేసి పరుగు తీస్తున్నారు.

నోవ్గోరోడ్, మాగాన మధ్య ప్రదేశంలో రైల్వేభాగంలో శత్రుబలములకు కీలకంగా వుండిన ప్రదేశములన్నీ రష్యన్ బలముల వశమై పోయినవి. మాగాను వశపరచుకోవడానికి నోవ్గోరోడ్, లెనిన్‌గ్రాడ్ రంగముల సైనిక దళములు కలిసి పనిచేసినవని తెలియవచ్చింది.

లెనిన్‌గ్రాడ్ రంగంలో అదనపు దళములవచ్చి రష్యను బలములను చేరుకున్నవి. ఆ రంగంలో తూర్పుకొనన సోవియట్‌దళములు దెబ్బతీస్తున్నవి.

క్రాస్నోయి - సెలో ప్రాంతంలో 45 జనపదములు, టోస్నోకు ఉత్తరాన ఈశాన్యాన కలిసి 30 జనపదములు సోలోనుబోవ్కా రైల్వేస్టేషను రష్యనుల వశమైనవని ప్రిపెట్ ఉపనదిని రష్యనుదళములు దాటినవి

ప్రిపెట్, బెరెసినా ప్రాంతాల మధ్యభాగంలో రష్యనులు నానాటికి మరింత గట్టిగా దెబ్బతీస్తున్నారని జర్మను సైన్యాధిపతి కొర్యాలయం ప్రకటించింది. ప్రిపెట్ నదికి ఉపనదియగు పిపానదిని ఆశేక తావులలో రష్యను డివిజనులు దాటివెళ్లినవి.

రష్యన్ సేనలు క్రమంగా గోమెల్ - పిన్స్క్ రైల్వేశాఖమీదకు పురోగమిస్తున్నవి ఈ ప్రాంతంలో అనేక గడులున్నవి. అవి ఇంకా మంచుకు గడ్డకట్టలేదు. త్రోవభాగునూ బురదమయమైన ప్రాంతంలో అడుగులు వేసుకుంటూ రష్యను సైనికులు పోరాడినవి.

యుగోస్లావియాలో దేశభక్తులకు విజయం

లండను, జనవరి 22:—

మార్షల్ టిటో దళములు యుగోస్లావియాలో గత మూడురోజులలో ఏడు పట్టణములను వశపరచుకున్నవి.

బోస్నియా తూర్పుభాగంలో పురనీసులలో సంఘర్షణలు జరుగుతున్నవి. క్రొషియాలో పోరు ఘోరంగా సాగుతున్నది.

లెనిన్‌గ్రాడ్‌కు ఆగ్నేయాన 1,80,000 మంది మొదలు 2,50,000 మంది వరకు జర్మనులు చిక్కుపడిపోయినట్లు గుమాగా పందులోనుంచి వచ్చే రష్యన్ సేన ఒకటి, అదనంగా రంగంలోకి వచ్చి దెబ్బతీసి విజృంభిస్తూవుండే సోవియట్ సేన ఒకటి రెండు వైపులుగా వచ్చి జర్మనుల స్థావరాన్ని చుట్టూరా కమ్మివేస్తున్నవి.

శత్రువును జయించుటకు చాలాకాలం పట్టును

బ్రిటిషు విమానశాఖ మంత్రి ప్రసంగం

ప్లిమత్, జనవరి 22:

బ్రిటిషు విమానశాఖామంత్రి యగు సర్ ఆర్చిబాల్డు సింక్లరుగారు ప్లిమత్‌లో ఉపన్యసిస్తూ యిలా నెప్పారు.

జర్మనీలోని ఫ్యాక్టరీలమీద మనము బాంబులు వేస్తున్నాము గాని ప్రజలమీద వేయ్యడం లేదు. పౌరులకు సర్వనాశనమీద వేయడం లేదు కాని జర్మనుబైలు మనిషులు సాధారణ పౌరులమీద వేసి జనసంహారం చేస్తున్నారు. అది యొక గొప్ప ప్రతాపంగా జర్మను రేడియోలో వెల్లడిస్తున్నారు.

జపానును జర్మనీని జయించుటకు చాలాకాలము పట్టును. కాని మనము శత్రువును జయింపగల్గుటకు ఇప్పుడు సాగించుచున్న విమానదాడులవల్ల శత్రుబలము క్షీణించి విజయము త్వరగా లభించి యుద్ధము త్వరగా ముగియగలదు.

స్టాలిన్‌గ్రాడుయుద్ధ మెటువంటిదో జర్మనీ మీదమనము సాగించుచున్న విమానదాడులు కూడా జర్మనుబలమును క్షీణింపజేయుచున్నవి. అట్లాంటిక్‌సముద్రంలో జర్మను జలాంతర్గాములతో మనము చేయుచున్న పోరాటముకూడా మన విజయమునకు సాధనభూతమై యున్నది.

ఇటలీలో రెండవరంగం

పడమటితీరమున మిత్రసేనల దాడి

రోమ్‌నగర రహదారులు 'బంద్' అయినవి

లండను, జనవరి 22:—

బ్రిటిషు, అమెరికను సైనికులు జనరల్ క్లార్కుగారి 5 వ సేనలోనివారు నేడు ప్రాతఃకాలమున ఇటలీపడమట తీరమున, ఎగిరి శత్రువు యిపుడు యేర్పరచుకొన్న అగ్రశ్రేణికి ఇనకాకలనే పేరు దిగిరని ఉత్తర ప్రకా మిత్రకేంద్రమునుండి ప్రకటించబడెను.

నేల దిగినసేనలకు నౌకాదళము విస్తృతదళములు కూడ తోడ్పడుచున్నవి. 5 వ సేనలోని యితర బ్రిటిషు, ఫ్రెంచి అమెరికను దళములు లిరిలోయలో తీవ్రమగుదాడులు చేయుచు, పడమటి తీరాన దిగిన సేనలకు తోడ్పడినవి.

మిత్రసేనలు నౌకలనుండి సూర్యోదయానికి పూర్వమే ఉత్తరంనుండి దక్షిణంవరకు అనేకమైళ్ళ పొడుగున సముద్రతీరమున దిగినవి. బ్రిటిషు కమాండోలు, అమెరికను రేంజరులు యీదాడియందు పాల్గొనుచున్నవి.

ఇటలీలో సైనికచర్యలన్నీ జనరల్ అలగ్జాండరుగారి నాయకత్వమున జరుగుచున్నవి.

బ్రిటిషు సేనలు ట్రిమాంపోలీ ఆక్రమించుకొని, శత్రు తిరుగుదాడులను అనేకచోట్ల తరిమివేసినవి. అనేకమంది ఖైదీలుగ పట్టబడిరి.

నెట్టూనోహార్బరు వశమయింది

ఇటలీ పడమటితీరమున నెట్టూనోహార్బరు సైబరునది సాగరసంగమంమధ్య మిత్రసేనలు దిగినవని, నెట్టూనో హార్బరు మిత్రసేనలవశమైనదని జర్మనువార్తాసంస్థ ప్రకటించెను.

నెట్టూనో రోమునగరానికి దక్షిణంగా 82 మైళ్లు దక్షిణంగానూ, ప్రస్తుత మిత్రసేనలున్న గారిగ్లియానోనదికి వాయవ్యంగా 57 మైళ్లమారంలో నున్నదేపుస్థలం. రోమునకరానికి పోయే తీరపురోడు నెటూనోమీదుగా పోవును.

మధ్యాహ్నంవరకు శత్రునిరోధం

ఇటలీపడమటితీరమున మిత్రసేనలు దిగి జయప్రదంగా సాగుచున్నవి. పరిస్థితులు సంతృప్తికరంగా సాగుచున్నవని ఆల్జియర్స్ రేడియో నేడు మధ్యాహ్నం ప్రకటించెను.

సేన దిగుటకు కొన్నిగంటలముందు నేల ఫిరంగుల దాడి ప్రారంభమయ్యెను. జర్మనులు మిత్రసేనలను కాస్సినోవద్దనే నిలిపివేయు

4-వ పేజీ చూడుడు

పాకిస్థాన్ వాదానికి సిఖులు బద్ధవిరోధులు

మాస్టర్ తారాసింగు ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 22:—

"దేశాన్ని విభజించి, వెళ్లండి" అని జిన్నాసాహేబ్ కరాచీలో బ్రిటిషు ప్రభుత్వాన్ని ఉద్దేశించి చేసిన ప్రకటన అర్థరహితమైనదనీ, పాకిస్థాన్‌వాదు సిఖులకు ఎంతమాత్రం అంగీకారంకాదనీ, దానిని వారు శాయశక్తులా నిరోధిస్తారనీ మాస్టర్ తారాసింగ్ నేడు ఢిల్లీ రాష్ట్రీయ అకాలీదళ మహాసభలో ప్రసంగించాడు.

పాకిస్థాన్ పేచీ

ఒక బ్రిటిష్ పత్రిక వ్యాఖ్య

లండను, జనవరి 21:—

పాకిస్థాను వస్తే, కలకత్తా డేవిస్ జిగ్ (లోలండుకు రేవుపట్నం) వలెతయారవుతుందని పేచీకోరుటేరం తప్పదనీ ఇండియన్ అనే బ్రిటిష్‌పత్రికలో వ్యాఖ్యానించాను.

జనాభాను మార్చగలిగితేనే పాకిస్థాన్ విధానం జయప్రదం గాగలదనీ అది జరిగే పీలులేదు గనక పాకిస్థాన్ ఏర్పడేమార్గం లేదనీ ఆపత్రిక వ్యాఖ్యానించింది.

ఆర్జెంటినాలో నాజీ ఏజంటు

లండను, జనవరి 22:—

దక్షిణ అమెరికాలోని ఆర్జెంటినాదేశ మంతటకు కాన్సులుగా ఉంటున్న నీవరు ఆస్మారు అల్బెర్టోహెల్మటునుత్రినిడాడులో బ్రిటిషుపోలీసులు అరెస్టు చేశారు. ఇకడు ఆర్జెంటినా కాన్సులుగా ఇప్పుడు పనిచేయుట లేదని ఆర్జెంటినా ప్రధానమంత్రి రామిరెజ్ గారు తెలియజేశారి. బ్రిటిషువారు అతనిని అరెస్టుచేయుట మంచిదే అని ఆర్జెంటినా ప్రభుత్వం అన్నది. ఆర్జెంటైనాలో జర్మను నాజీ ఏజెట్లు ఇంకా మరికొందరున్నట్లుగా అనుమానం కలిగి మరికొందరిని ఆర్జెంటైను పోలీసులు అరెస్టు చేశారు. అతడు ఆర్జెంటైనా నుంచి యూరోపుకు ప్రయాణమై పోవుచున్నాడు. తాను నాజీ ఏజెంటునని ఒప్పుకొన్నాడు.

యూరపియన్‌కన్య అరెస్టు

సైనిటాల్, జనవరి 22:—

వార్ధా విద్యాసంఘ సభ్యురాలు కేథరీన్ హెయిల్‌మన్‌కన్య (ఆమె వ్యావహారిక నామధేయం సరళా జెన్)ను ముదాబాద్ రైల్వేస్టేషన్‌వద్ద అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

ఆగ్రోరామంచి రెండు రోజుల్లో వెళ్లిపోయి అక్కడనుండి 28 మైళ్ల దూరంలోవున్న ఆమె నివాసస్థానంలో ఉండిపోవలసిందనీ, జిల్లా కలెక్టర్ అనుమతిలేందే అక్కడనుంచి కదలరాదనీ జిల్లా అధికారులు ఉత్తరువు చేసినారు. ఆగ్రోరానుంచి వెళ్లిపోయేముందు ఈ ఉత్తరువును ధిక్కరించుచున్నానని ఆమె కలెక్టర్‌కు వ్రాసెనట.

"గమ్యస్థానంచేరేవరకు నిశ్చలంగాపోరాడాలి"

శ్రీమతి సరోజనీనాయుడు స్వాతంత్ర్యదిన సందేశము

అలహాబాద్, జనవరి 22:—

"సులభంగా రాజీపడిపోయేమార్గంకాదు మనం చూడవలసింది! అవమానకరంగా లొంగిపోవడంకాదు మన కర్తవ్యం! గౌరవప్రదంగా సమాధానం కుదిరితే సరేసరి, లేకుంటే మనంత్యాగాలకు సిద్ధంకావలసిందే అది కంటకప్రాయమైనమార్గమే కాని స్వాతంత్ర్యానికి అదే దారి తీస్తుంది" అని శ్రీమతి సరోజినీనాయుడుగారు స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో దేశీయులను ఉద్బోధించినది.

నిశ్చల మనస్కులమై, అకుంఠితధైర్యోత్సాహాలతో కర్తవ్యపరాయణులై దేశభక్తులందరు వర్తించవలెనని ఆమె ప్రకటించింది. ప్రపంచంలో కంటికి గట్టికుండెగలవారు 'పిరి'నని భావిచరిత్రకారుడు ప్రశంసించేవిధంగా ఈతరుణంలో కాంగ్రెసువారు నెల్లరు మెలగవలెనని ఆమె హెచ్చరించినది.

కాంగ్రెసునిర్ణయములను ఏకారణంచేతనైనా సరే తిరస్కరింపంపజేసినవారు, కాంగ్రెసుపేరుతోగాక, మరొకవిధంగా వ్యవహరించి దేశంలో ప్రచారం సాగింపవచ్చునేగాని అసంఘటితపరిచి వ్యవహరించరాదని ఆమె స్పష్టీకరించింది.

కాంగ్రెసు ఆదేశమును తలదాల్చుట అత్యావశ్యకసంఖ్యాకులగు దేశీయులెల్లరు, ఆహింసను విడువక, జాతీయైక్యతను కృషిచేస్తూ, దేశాన్నిపీడించే, దేశానికి వినాశకరమగు అన్నిశక్తులతో ఎడతెగకుండా పోరుసల్పుతూ వుండవలసిందేనని ఆమె ఆదేశం.

కాంగ్రెసువారు కావలెనని ఇదివరకు వదలివేసిన పదవులను తిరిగి సంపాదించడానికి, లేక మునుపటి కాంగ్రెసు నిర్ణయములను (నాయకులు జైలులోవుండగనే) తారుమారుచేసే ప్రయత్నములను కాంగ్రెసు అనుయాయులు ఎంతమాత్రమూ హర్షించరాదని ఆమె తెలియజేస్తున్నది.

నిషేధాజ్ఞలు

కరాచీ, జనవరి 22:—

ఈనెల 26 వ తేదీన జరిగింపులు, ఉత్సవాలు, సభలు, సమావేశాలు జరుపరాదని సింధుప్రభుత్వం ఉత్తరువుచేసింది. అదేప్రకారం అన్నిజిల్లాపట్టణాల్లోనూ నిషేధాజ్ఞల నమలు జరుపవలసిందని అన్నిజిల్లాల కలెక్టరులకూ తాఖీదులు పంపబడినాయి.

రాయల్పిండి కలెక్టర్ ఉత్తరువు

రావల్పిండి, జనవరి 22:—

రావల్పిండి మునిసిపల్ పరిధిలో 26 వ తేదీన బహిరంగసభలు జరపరాదని జిల్లా కలెక్టర్‌గారు ఉత్తర్వు చేసినారు.

విద్యాబోధనద్వారా ప్రపంచశాంతికి మార్గం

సుప్రసిద్ధ రచయిత వెర్ల్‌బక్ సూచన

న్యూయార్క్, జనవరి 19:—

విద్యాబోధన అంతర్జాతీయ దృక్పథంతో జరిగితే తప్ప, లోకానికి ముక్తిలేదని సుప్రసిద్ధ అమెరికా రచయిత్రి పెర్ల్‌బక్ నేడు ఒకసభలో ప్రకటించింది.

ఏకదేశం, ఏకప్రాంతం అనే ధోరణిలో విద్యాధ్యాయనం నడిస్తే మానవత్వం నిర్మూలంగాక తప్పదని ఆమె స్పష్టీకరించింది. ప్రపంచంలో శాంతి, భద్రతలు సుస్థిరములై వుండవలెనంటే, అన్నిదేశములలో విద్యాబోధన ఒకేధోరణిని అనుసరించివుండవలెనని ఆమె అభిప్రాయం. ఏకప్రపంచవాసులమని విద్యార్థులకు విశ్వాసంకలిగించే కర్తవ్యం పాఠశాలలపై ఉపాధ్యాయులపై నున్నదని ఆమె ప్రకటించింది.

పండితులేచక్రాని భాషాబోధకులు

గుడివాడసభలో శ్రీ లక్కరాజు సుబ్బారావుగారి ప్రసంగం

గుడివాడ, జనవరి 22:

పాఠ్యపుస్తకాలు ప్రకారం ఏర్పడగల పాఠశాలలలో, మాతృభాషద్వారా బోధన చాల ప్రాధాన్యం కలిగించగలదనియు, మాతృభాషలో విద్యార్థులకు చక్కని ప్రావీణ్యంకలగడానికి తెలుగుపండితులే బోధకులుగా వుండవలెనని సర్వోత్తమమనీ, ఉపాధ్యాయ పండితే పరిమస్తులో శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు అధ్యక్షోపన్యాసంలో ప్రకటించిరి.

బెజవాడ, జనవరి 20:—

ఆ రేగి పులు సభలుచేసి నేడు కమ్యూనిస్టు స్త్రీగారు లెనిన్ జే జరిపిరి.

పాడిపశువుల వధ నిషేధము

ఝాన్సీ, జనవరి 22:—

రెండుసంవత్సరాలవయస్సుకు లోపు నొర్రెలనూ, రెండున్నర సంవత్సరాల లోపు మేకలనూ, పది సంవత్సరాల లోపు ఆవులనూ, పన్నెండు సంవత్సరాలలోపు గేదెలను వధ చేయరాదని జిల్లాకలెక్టర్ ఉత్తరువు చేసినాడు. పాలిచ్చే ఆవులనూ, గేదెలనూ, వాటి వయస్సు ఎంతైనాసరే చంపరాదని కూడా ఈఉత్తరువులో తెలియచేసినాడు. ఈ ఉత్తరువు నుల్లంఘించినందుకు ఒక కసాయివానిని పోలీసులు అరెస్టుచేసినారు.

'నేషనల్ హెరాల్డు' ప్రెస్‌పై నిషేధం రద్దు

లక్నో, జనవరి 22:—

'నేషనల్ హెరాల్డ్' ముద్రణాలయంపై నిషేధాజ్ఞను రద్దుచేస్తూ, రాష్ట్రీయప్రభుత్వం ఒకప్రకటన చేసింది.

'మరి పత్రిక విషయం ఏమిటో' అని అడుగగా, 'నేషనల్ హెరాల్డ్' పత్రికపై నిషేధం తొలగింపు విషయమై తనకేమీ వర్తమానం రాష్ట్రీయ ప్రభుత్వం వద్దనుంచి రాలేదని పత్రిక డైరెక్టర్ కృష్ణనారాయణగారు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పిరి.

సర్ రుధర్‌ఫర్డుకు సెలవు

కలకత్తా, జనవరి 22:—

తాత్కాలికంగా బెంగాల్ గవర్నర్‌గా పనిచేసిన టీహోల్ గవర్నర్ సర్ తామస్ రుధర్‌ఫర్డ్‌గారు ఈదినంనుంచీ కొంతకాలం సెలవుమీద పోతున్నారు ఆరోగ్యకారణాలవలన విదేశప్రయాణం చేయదలచినారు.

భారతదేశ క్షామం

5 మాసాలలో 10 లక్షలు మరణించారు

లండను, జనవరి 22:—

గత గురువారం నాడు కామన్సుసభలో ఇండియా కార్యదర్శి అమెరీగారు ఉపన్యసిస్తూ కాటకమువల్లను వ్యాధులవల్లను గత 5 మాసాలలో మరణించినవారు 10 లక్షలకు మించియుండరని అంటే సభలో కరతాళధ్వనులుకూడ లేవు. ఈవిషయమై వ్యాఖ్యానం చేస్తూ న్యూమ్రోనికలపత్రిక యిలా వ్రాసింది. ఇంతకన్నా ఘోరపరిస్థితు లుండగలవా? బ్రిటిష్‌వారి ప్రతిష్ఠకు కళంకము తెచ్చుటకు అది ఒక్కటే చాలు. కొత్తపైస్రాయి యీ ఆహారసమస్యను పరిష్కరిస్తానని ఆశగా ఉంది. కొత్త బెంగాలు గవర్నరు కాసీగారు కూడా యీ ఆహారసమస్యనే అన్నింటికన్న ముఖ్యంగా ముందు పరిష్కరించవలసి యున్నారు.

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ

పాట్నా, జనవరి 22:—

కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ పాట్నాశాఖ కార్యాలయం ఉన్న యింటిని స్థానిక పోలీసులు కనిపెట్టి, ఆ యింటిని సోదాచేసినారు. నిషేధకరపత్రాలను, పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో అబ్దుల్ కయూమ్ (కాంగ్రెస్ సోషలిస్టును) అరెస్టుచేసినారు.

లండనుపై జర్మనువిమాన దాడి

90 విమానాలు వచ్చాయి

లండను, జనవరి 22:—

గతరాత్రి ఇంగ్లాండు ఆగ్నేయభాగం మీదకు అర్ధరాత్రికి ఘార్వయున్నూ తెల్లవారుజామునయున్నూ వెరశి 91 జర్మను విమానాలు వచ్చాయి.

వానిలో మూడోవంతు అనగా 30 విమానాలు లండనుమీదకు వచ్చాయి. లండను నగరప్రాంతంలో కొన్నిబాంబులుపడ్డాయి. కొంతఆస్తి ధ్వంసమైనది. చాలామంది మరణించారు. 8 శత్రువిమానాలు పడగొట్టబడెను మంటలార్పెడి పటాలమొకటి మూలిపడిన గోడలక్రింద 3 గంటలనేపు కూరుకొనియుండెను. పక్కగదిలో కొందరుఅగ్నినిర్వాపక దళంలోని బాలికలు చాలా సాహసంగా పనిచేశారు. ఇంగ్లండు ఆగ్నేయభాగంలో ఒక ఆస్పత్రిమీద బాంబులు పడెను. లండనులో ఒకచోట చిచ్చుబాణములపడి కొందరు ఆఫీసర్లు తినులపడిపోయి, చాలా ఇళ్లు ధ్వంసమైనవి. సారాయిడిస్టిలరీ నిల్వ ఉంచేచోట బాంబులుపడి చాలా కొద్దిమంది లేచెను.

మదనపల్లి, జనవరి 22:—

నిన్నటివరం సాయంకాలం మదనపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామానుజంగారు, మదనపల్లి జాతీయ విద్యార్థి సంస్థ ఆఫీసును సోదాచేసి, ఆఫీసుకు కి తాళంవేసి సీలు చేసికొని, ఆఫీసుబోర్డు తీసికొనిపోయిరి.

గ్రంథసమీక్ష

అనుభవ హోమోపతి
పశువైద్య చింతామణి

[డాక్టరు వి. ఎల్. నారాయణరావుగారు నాలుగు రూపాయలు. హోమోపతి మెడికల్ హోం, కింతాడా కోటపాలెం, పోస్టు చోడవరం. విశాఖపట్నం జిల్లాసు గ్రామీణులు కొనుకుతవి.]

ప్రస్తుతం మనదేశంలో ఆరోగ్యం లేదు, అనారోగ్యం ఎక్కువ, సుఖం కొరకరదు. సుఖాభాస, సుఖాన్ని నొంగిలిద్దామనే లోభమూ ఎక్కువ. మనుష్యులకోల యిలా వుంటే—పశువులకోల ఎలావుంటుందో ఆలోచించవలసినపనంగానే. ఘూనీ, పశువులూ మనకు సంపదలు. మన పశువులకు వచ్చే జాడ్యాలనుసరించి, పరీక్షద్ధతీసుకోడమూ గూడానా ఆచిత్త్వం మిగిలిఉండి. మన పశుసంపద భాగ్యవంతం కావడానికి యిలాంటి పుస్తకాలు చాలా అవసరం. సులభసాధ్యము లయిన హోమియోపతి మందులతో వ్యాధులను కుదిర్చే ఈగ్రంథమును తయారుచేసిన గ్రంథకర్తగారు పూజ్యులు. గ్రంథప్రయోజన మమూల్యమయినది.

* * *

శివపంచస్తవి

[సంపాదకులు శ్రీ చిదిరెమనం వీరభద్రశర్మగారు. ధర రూపాయి పావలా. ప్రకాశకులు, శివధర్మ గ్రంథమాల, శ్రీమతి కె నాగమ్మ. ధర్మనిలయం శశిందాబాదు-తక్కువ.]

పుష్పదంతుని మహిమ్నస్తవము, మల్లాణస్తవము, మలయరాజస్తవము, ఆచార్య కుండి ఆనామయస్తవము, హాలాయుధ స్తవము అను అయిదు శివస్తవముల కూర్పు ఈ గ్రంథము.

మన శతకములవంటివి ఈ స్తవములు. ఈ నాటిమాట మరీవిచారకరము గాని కొంతకాలము క్రితం వరకూ, స్తవములను కంఠపాఠము చేసి, మనోనైర్మల్యమును మనవారందరు పొందుచు వచ్చినారు. శివస్తవములను అయిదింటిని ఏరి, వాటికి భక్తిరంజకమును పేరిటి తెనుగు వ్యాఖ్యానమును శ్రీ వీరభద్రశర్మగారు రచించినారు. పై స్తవములకు పలువురు ప్రాసిన ఆంధ్రానువాదములనుగూడ చేర్చి గ్రంథమును సుందరతరముగ సాకల్యముగ ప్రచురించినారు. ధర మరీ తక్కువ. వీరభద్రశర్మగారిపూనిక మరియు కొనియాడ తగినదైయున్నది. వీరు సమపార్జించిన విద్యయంతేమి, చేయుచున్న ప్రశస్తతరమైనవిద్యామతకైంకర్యమంతేమి అన్ని విధాలా పూజ్యులు.

కుమిలి ఘాటీ

శ్రీ కే. ఎస్. ఎన్. రావు

కుమిలిఘాటీ విజయనగరానికి సుమారు నాలుగుమైళ్లు దూరంలో తూర్పుదిక్కుగా నున్నది. ఘాటీ కంటమైలు సూరయిన కుమిలియను నొక పల్లెటిగ్రామ ముండుటచే ఆ వూరు పేరనే 'కుమిలి ఘాటీ' యని పిలవబడుచున్నది. విజయనగరంనుండి ఘాటీకి పోవుమార్గంలో ఫుటబాలు వంటివారి రహదారి అరమైలును, పల్లాలోర్గునారది అరమైలును సర్వమును గానాన్నవి తిక్కినరహదారీ యంతేయు బండిబాట, కాలిబాట. అది కూడా బండెడానిమాదిగా మైలు ముండ్లకంచెతో నిండి కూన్నది. వర్షాకాలమున మాత్రమే బాట పోవుట బహుదుర్లభం.

ఘాటీకి పోవుమార్గమున కిరుపార్శ్వములగల జొన్నచేలలో నుంటనక్కలు హాయిగా నిరురపోవుచున్నవి. నక్కపిల్లలు కుక్కపిల్లలవలె పరుగులిడుచున్నవి. ఘాటీసమీపమునగల ఒక పెద్ద బండలోనుండి మూడు పెద్దనక్కలు బయటకు వచ్చి మాదారికడ్డుగా నిలబడి పెద్ద (ఊళ) కేకలిడినవి. మేము ధైర్యముతో క్రిందనున్న ఒక నుంగురాయిని తీసి విసరగా అవి శోకలుముడుచుకొని పారిపోయినవి.

పెద్దపెద్ద బొరియల ముఖద్వారమున చాలామంది పుత్రలు – ఎలుకలు కన్పించినవి. అవి పూర్వపు మృతకళేబరాలను నక్కలు ఈడ్చుకుని వచ్చి భక్షించ శేషించిన దుమ్ములు– ఎలుకలు, పుత్రలను విడిచినట్లుగా గ్రహించితిమి.

ఘాటీ అంతా గొప్పగొప్ప వల్మీకాలు క్రొంతియులైన వటవృక్షములతో నిండియున్నవి కాని సర్పములు యెక్కడా కన్పించలేదు. దట్టముగా పెరిగిన వృక్షపంక్తులుండి సూర్యరశ్మి కన్పించలేదు. హిమోత్పర్వతప్రాంతమున నున్నట్లు ఘాటీ యంతయు చల్లని మందమారుతావృతమై యున్నది. యిట్టివినిర్మల ప్రకృతి సుందరారణ్యమక వనప్రదేశములో సంచరించి: మానవు విజ్ఞానం మహా వికాసాభివృద్ధి యనునది వేరుగా చెప్పవలెనా? విశేషముగా పెరిగినవరిందచెట్లగింజలు నేలమీద కుప్పలు కుప్పలుగ పడి చిత్రాతిచిత్రముగ మెరయుచున్నవి జీడిమామిడిచెట్లు పుష్పాలం కృతశోభితో విరివిగ పెరిగియున్నవి. రాసుదందువలె కోతులు – కొండముచ్చులు తమతమ పిల్లలను కడుపులలో చక్కగ నిరికించుకొని విలాసముగ నొక చెట్టుపైనుండి మరియొక చెట్టుపైకి గంతు లిడుచున్నవి. 'ఆంటీరండా'ను మారుపేరు గల గబ్బిలాలు కీచుకీచు గొంతుకలతో ఘాటీయంతట ప్రతిధ్వని పుట్టించుచున్నవి. మరియొక చోట మైదానప్రదేశంలో రెండు తులసికోటలు– రెండు గోలెములతో మంచినీరు (త్రాగునటకు యిత్తడి గ్లాసువంటి పాత్ర గలదు.) బాటసారుల దాహశాంతికై ఒక ధర్మదాత వేలకొల్పియున్నాడు. ఈ ప్రదేశమునకు తూర్పుగా కొంతదూరము పోయినచో క్రింబికి దిగుటకు (అరణ్యమార్గమునకు) సూరురు రెండువందల మెట్లు (సుమ్మం, రాతితో కట్టబడినవి) గలవు. యివి వేటయందు ప్రతి గల ఒకానొక విజయనగర ప్రభువరేణ్యునిచేత కట్టించబడినట్లుగా కానవచుచున్నవి. మెట్లు దిగి క్రిందకు వెళ్లితిమి, అది అంతయు ఒక నిర్జనారణ్యప్రదేశము. ఒక రిట్టచెట్టు ప్రక్కగా ఒక ధర్మదాతచే త్రివ్రంచబడిన మంచినీళ్లబావి – చేద గలవు. కొంచెము మంచినీళ్లు త్రాగితిమి గదా! కదలీ ఫలములను మైమరపించు ఆ నీరము లెంతయో తీపిగను, రుచికరముగ నుండెను. కొంతసేపు విశ్రాంతి నందిన పిమ్మట మేము మువ్వురం ఆ నిర్మానుష్య ప్రదేశంలో సుమారు ఒక మైలు దూరము వరకు ప్రకృతిశోభను దిలకిస్తూ నడచిపోయి మరల ఘాటీనిచేరుకుంటిమి.

ఘాటీ ఎత్తైన శిఖరమున నిలబడి తూర్పుగా చూచితిమి. కోనాడసముద్రం కన్నుల పండువుగా పెద్దపెద్ద కెరటములతో నగపడుచుండెను. 'నదీనాం సాగరోగతి' యనువాక్యానుసరణి శారదానది పరిపూర్ణ జలప్రవాహంతో సాగరమున గలియుచున్నది. ఘాటీ పైభాగమునుండి మా విజయనగర పట్టణ మగుపడునేమో యని అతి జాగరూకతతో పరిశీలించితిమి కాని దట్టముగా పెరిగిన వృక్షపంక్తి తావీయలేదు.

సాయంత్రం ఆరుగంటలకు గృహాన్ముఖులమైతిమి. దారిపొడుగునా నక్కకూతలు విని చెవులు చిల్లులు పడినవి. వాక – బలుసుతుప్పలలో అనేక చెవుల పిల్లులు–అడవిపిల్లులు – ముంగిసలు కన్పడినవి

ఇప్పటికి యాభైయేళ్లకు పూర్వం మన తెనుగుదేశంలో చదువులస్థితి ఎలావుండేదని కొందరుమిత్రులను అడిగితే వారు తమ అనభవాలు చెప్పారు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులుగారు రామచంద్రవిజయము గణపతి అనేనవలలలో చేసిన వర్ణనలో అతిశయోక్తి లేమీ లేవు.

ఈకిందిసంగతులు నా మిత్రులు బ్రహ్మశ్రీ చేకపల్లి విశ్వనాథంగారు చెప్పినవి:—

నాచిన్నతనంలో అనగా ఇప్పటికి 50 సంవత్సరాలకు పూర్వం పల్లెటయందు ఒకటే పాఠశాలయున్నూ పట్నములలో 4.5 పాఠశాలలున్నూ వుండెడివి. యిట్టిపాఠశాలకు అప్పటి వాడుక పేరు "బడి"యనియే. యీ బడి యే కారణంగారి అరుసుమీదనో–గ్రామకచేరిసావడివద్దనో, లేదా విశాలముగా యున్న ఏగృహస్థునియింటి అరుసుమీదనో ఏర్పాటుచేసేవారు.

పూర్వపుపంతుళ్లు సాధారణముగా ముసలివారే అయియుండెడివారు. 50 సంవత్సరములు వయసుదాటినవారే యిట్టిబోధనకు పూనుకొనేవారు. అప్పటిప్రజాభిప్రాయముకూడా అలాగునే యుండెడిది. బరియందు పిల్లలకు బల్లలుగాని పంతులవారికి కుర్చీలు గాని లేవు. సాధారణంగా నేలమీదను కూర్చునేవారు. పంతులు యెప్పుడు పిల్లల పుస్తకములవెంబడి తిరుగుచూ పాఠములను వప్పగించుకొనుట కలదు. యీపిల్లలకు 8,4 తరగతులక్రింద భాగించి అన్నితరగతులకూ యీ ఒక్కపంతులే చదువు చెప్పవలసి వచ్చుటచేత ఒక్కనిముషముకూడా కూర్చుండుటకు వీలులేదు. పిల్లలు కూర్చుండుటకు తాటియాకుతో అల్లబడిన చిన్నచిన్నచాపలు ఎవరివి వారు కూడా తెచ్చుకొనువారు. వీటికి "చదర"అని యనేవారు. పుస్తకములు పెట్టుకొనుటకుకూడా తాటియాకుతో అల్లబడి మూత గలిగియున్న వకసంచిలాటిపెట్టి యుండెడిది. అప్పటికి తాటియాకుల పుస్తకములమీద వ్రాయుట క్షీణించవచ్చినది. కొందరు ముఖ్యముగా వైశ్యబాలురు వారి వ్యాపారసంబంధమయిన లెఖలు వ్రాయనేర్చుకొనుటకు తాటియాకుపుస్తకములమీద అభ్యాసముచేసెడివారు. వీటిమీద వ్రాయుటకు యినుపఘంటము లుపయోగించెడివారు.

కాగితములమీద వ్రాయుటకు కలములు సాధారణముగా అభ్యాసము ప్రారంభములో రుబ్బురకలముతో వ్రాసెడివారు. క్రమముగా బాతుకలములు వెమలికలములతో వ్రాసెడివారు. పూర్వకాలములో దస్తూరీ బాగా రుండుట ముఖ్యమయిన వుద్దేశము. పిల్లలు అందరిదస్తూరీ అందముగా నుండులాగున పంతులు శ్రద్ధవహించి శిక్షనిచ్చెడివారు. పిల్లలకు చొక్కాలుగాని బానులుగాని లేకుండెడివి. గోచియున్న ముడివేసుకొనుటకు నుడ్డతాడున్నా కలసి గోణ మందురు. పిల్లలు సాయంత్రం యింటికి రాగానే అన్నిజాతులవారున్నూ బల్లోకి కట్టుకొని వల్లిన గోణములను విడిచి వేరే చిన్నబానులుగాని మరివక గోణములుగాని ధరించేవారు. పంతులుగారి చేతులో చేసుబెత్తము ఎల్లప్పుడు ఆసుచు నేయుండును. ప్రథమమున అక్షరములను నేర్చుకొనుట ఓ. న. మ అక్షరములు నేలమీద గొయ్యిగా చేసి అందులో వేలు నడిపించుట క్రమముగా నేలమీద యిసుకపోసి ఆ అక్షరములను వ్రాయించుట బాగా వచ్చినతరువాత పలకలమీద వ్రాయించుపద్ధతి యుండెడిది.

యిరవై ఎక్కములు తుణ్ణముగా అందరికీ వచ్చునట్లు ప్రతిరోజు సాయంత్రం అందరిచేతను చెప్పించెడివాడు. యెక్కములు వచ్చుటవల్ల లెఖలు చేయుటకు సులువుగా నుండును సంవత్సరముల పేర్లు తెనుగు మాసములు వారములు నక్షత్రముల పేర్లు చెప్పించెడివారు.

నిబంధనను దస్తూరీలు చదువ నేర్చుకొనుటకు పుస్తకములను వుత్తరములు సంగ్రహించి వాటిని చదువ నేర్పించెడివారు. అప్పటి రోజులలో పిల్లలు అల్లరి చేయుటకు గాని పంతులుగారిని ఖేరాకోళము చేసి ఆడించుటకు గాని వీలు లేదు. సరిగా పాఠములు రాని యెడల బెత్తముతో కొట్టుటయున్నూ యింకొ బండతేరినవారిని కోదండము తీయుటయున్నూ కలదు. కోదండ మనగా అల్లరిపిల్లవానిని శిక్షించు ఒకపద్ధతి. రెండు చేతులు తాళ్లచేత మూలయొక్క స్థేలాడతీయగా కొళ్లక్రింద చేలపగజంఎత్తుగ నుండును. నేలమీద యినుప ఘంటములు నూడివంటి మొనలను పైకి పెట్టి పాతిపెట్టుట యింకొ అవసర మయినయెడల తాటాకుల మంట చన్నగిరా భయము కలుగ చేయుటకు వెలిగించుట కూడ కలదు. అట్లు ఒక పావుగంట వుంచి దింపివేయుదురు. అట్లు అప్పుడు శిక్ష పొంది బాధపడినవారిలో ఒకరు నెలకు రు 500–0–0 ల జీతములోనికి వచ్చి పింఛను పుచ్చుకొని యున్నారు. వారు ఆ పంతులుకుటుంబమువారికి యిప్పటికిన్నీ నెల 1 కి 5–0–0 లు పంపిస్తూయున్నారు.

క్రమక్రమముగా యీవీధి బళ్లు సంస్కారవాయు వృద్ధిచేసి యిఁగీషు నూర్కళ్లగా మార్చి అందుకు తార్కాణముగా అన్నిచోట్లను చాలా యున్నవి. నేను స్వయముగా చదువుకొన్న రాజమహేంద్రవరంలోని వీధిబడిని గురించి, అందలివిద్యార్థులు ఉపాధ్యాయులను గురించి కొంత యీక్రింద సంగ్రహముగా వ్రాసెదను.

సుమారు 1880 సం॥లో రాజమండ్రిలో యిన్నీసుపేటలో నొక వీధిబడి యుండెడిది దానిని ఉచ్చాశ్రీరాములుగారు అనే ఒక బ్రాహ్మణుడు యేర్పరచుకొనియుండెను. మొదట నలుగురుపిల్లలకు తాను అన్నదాకుయున్న యింటి చిన్న అరుసుమీద చేర్చి చదువు చెప్పుకొనేవారట వారి విద్యాభ్యాసము మాని యిరువురు వారు ఆ పేటలోనివారు వారి పిల్లలను పంపించుటచేత ఆ అరుసు చాలక ఎదుట విశాలముగా యున్న బచ్చు రామేశంగారికి చెందిన ధాన్యపు కొట్ల అరుసు మీద కు మార్చబడెను. యీ శ్రీరాములుగారు బ్రహ్మచారి. సంసారతాపత్రయము లేనందున

[6 వ పేజీ చూడుడు]

చిత్రాలు

వేషభూషలు

నేను దక్షిణహిందూదేశమునందలి ఆంధ్ర కర్ణాట, తమిళ, మలయాళదేశములందలి స్త్రీ లెన్నివిధములుగ దుమశిరోజములను బరిష్కారమొనర్తురో యన్నిన్ని విధములు, ఇంకనంత కెక్కువరీతుల నమరావతీస్త్రీలు శిరోజములను సొగసుగ పరిష్కరించుకొనుచు మండినట్లు అమరావతీ శిల్పచిత్రములనుబట్టి తెలియఁగలదు. రాజులును, కొప్పయింటి చూడుఁబడుచులును పాపటబొట్టువలె నుదుటిమీఁదికి వ్రేలాడు నొకవిధమయిన యూళిరణమును ధరించుచుండిరి. కేశములు నూలుకుళ్ళాయలను ధరించుటకూడఁ గలదు. అమరావతీశిల్పమునఁ దీర్చినస్త్రీలు కొప్పవారయినది, కొలఁదివారయినది వారి వేషభూషాదులనుబట్టియే నిర్ణయింపవచ్చును.

—టి. ఎన్. రామచంద్రన్.

* * *

ప్రజాబాహుళ్య సేవ

తమ పొంతానికి డబ్బు సంపాదించాలన్న కోర్కెకన్నా, ప్రజాబాహుళ్యానికి సేవ జేయాలని, అందరి ఉపయోగానికొరకు అందమైన వస్తువుల సృష్టించాలన్న కోర్కె ఆకేరులలో ఉంచని – అందునూ హెచ్చుగా నందని ముందు మీరు కొన్ని ఉదాహరణలిచ్చాను. పొంతానికి ఇల్లు కట్టుకోడం ప్రజలందరికొరకు దేవాలయాన్ని కట్టడం అన్న ఉదాహరణను గమనించండి. దీన్ని బట్టి ఒక వస్తువు ప్రజల సొమ్మైనంతమాత్రాన ప్రజలు దాన్ని అనాదరతతో చూస్తారన్న విషయం అబద్ధమని తేలుతుంది.

చక్రవర్తుల రాజగోపాలాచారి.

* * *

రాజప్రతినిధి
కనిపెట్టుకొనివుండడం

హిందూదేశంలో మొట్టమొదట కారు తెప్పించినవాడు మింటోప్రభువు. అమింటో ప్రభువు ఒకనాడు రాత్రి [కోడి] రామమూర్తి నాయుడి పరక్కసు ప్రదర్శనానికి వచ్చినాడు. రామమూర్తిసామురడీలను చూచి ప్రభువు చకితుడయిపోయినాడు. అంత బలశాలి తన మోటారుకారును ఆపగలడేమో విచారించవలె ననుకొన్నాడు. ఆ విషయము స్వయముగా మాట్లాడడానికి మింటోప్రభువు వర్తమానము చేసినాడు. రామమూర్తి ప్రతిరోజూ రాత్రిపూట ఏనుగు పరడీ చేయడానికి ముందు ఒక అరగంట సేపు తన యిష్టదైవము వీరహనుమంతుణ్ణి పూజచేసేవాడు ఆసమయములో అతనుండే ప్రాంతాలకు పోవడానికి ఎవరికీ వీలులేదు. ఆప్పుడు–అటువంటి సమయములో మింటోప్రభువు చూడదలచుకొన్నాడు. అందువల్ల అయిదు నిమిషములవరకూ మింటోప్రభువు కని పెట్టుకొని వుండవలసివచ్చింది.

—శ్రీనివాసశిరోమణి.

నా దృష్టి - నా సృష్టి

శ్రీ నిడదవోలు వేంకటరావు

ఇటీవల కొంతకాలంనుండి అప్పుడప్పుడు ఆంధ్రవారపత్రికలో నేను ప్రచురిస్తున్న లేఖలను పెద్దల జీవిత విశేషాలను చదువుతూన్న నా మిత్రులు పరిచితులు కొందరు ప్రశ్న వేస్తూవచ్చారు "మీ రెంత మట్టుకూ వారిలో నుండే సంకలాలనే వర్ణిస్తూంటారు గాని, లోపాలను గూడా ఎందుకు విమర్శించరు?" అని.

నేను బాల్యంనుండే పుస్తకాలను దగ్గరపెట్టుకుని చదువుతూండేవాడను. వ్రాసినా అంతే. చూచినాకూడ అలాగే. నా పంతుళ్లు "ఒరే! నిర్భాగ్యుడా! ఈ గురభ్యాసాన్ని మానకపోతే చీకుతాం, చంపుతాం." అంటూ బెదిరిస్తూండేవారు. ఒక్కొక్కప్పుడు చెంపలు వాయ కొడుతూండేవారు కూడాను. ఇంటిదగ్గర నా తెల్లిదండ్రులు కూడా "ఇకేమి పాడు అలవాటురా నాయనా! మానుకో" అని మందలిస్తూండేవారు.

మా అమ్మ 'ఒరే అబ్బాయీ! నీకు రేపు పెళ్లివారు వస్తూన్నారు. నీ తెలివి నేటలు పరీక్షించడం కోసం ఏదైనా పుస్తకమిచ్చి చదవమంటారు. నీ పిలానున కళ్లజోడు రగా పెట్టుకొని చదవ తొడికితే 'పెళ్లికొడుకుకు కళ్లు కనబడవు. స్త్రీకి పెళ్లికొడుకుకు పిల్ల నెల్లా యిస్తాం?' అని తిరిగి పోతారు. నీకు పెళ్లి కాగుదా పన్యాసీ' అని తిరస్కరిస్తూండేది. ఆ వయస్సులో 'పెళ్లి' 'పిల్ల' అంటే అర్థంకాక నిర్ఘాంత పోయి చూస్తూండేవాడిని. క్రమక్రమంగా వయస్సు వస్తూన్నకొద్దీ నా కిది యొక దురలవాటుమాత్రం కాదనీ, నా కళ్లల్లో నుండే దోషమేమోననీ అనుమానం తట్టుతూండేది.

కొంతకాలానికి స్వతంత్రము, కొంచెంగా సంపాదన, అనే అలవాట్లలోనికి దిగగానే నాకో బుద్ధిపుట్టింది నాకళ్లు, నాదృష్టి పరీక్షచేయించుకోవాలని. ఒకనాడు నేను నాకు పరిచితుడైన కళ్ల డాక్టరు దగ్గరకు వెళ్లి 'నాకు చిన్నప్పటినుండీ దగ్గరచూపుతో చదవడం, చూడడం అలవాటు. ఈ అలవాటు దూరలవాటు, నాకు దృష్టిలో లోపమేమైన ఉన్నదేమో పరీక్షచేయండి' అన్నాను. "మీకళ్లు బాగా పరీక్షచేయవలసివస్తే రమారమీ నూరు గంటలు పడుతుంది" అన్నాడు డాక్టరు. మొట్టమొదట ఆక్షరాల అట్టను ఎదురుగా దూరంగా కట్టి కళ్లకు అద్దాలు తగిలిస్తూ, మారుస్తూ చదివించడం మొదలు పెట్టాడు. పరీక్షించాడు. "నీ కళ్లలో హ్రస్వదృష్టి (Short Light) అనే దోషం ఉంది దీనికి చాలాకాలంక్రిందటనే తగిన 'సులోచనములు' పెట్టుకోవలసి యుండెను. ఆలస్యంచేయడంవల్ల క్రమంగా నుదురిపోయింది.' అని చెపుతూ నా దృష్టికి తగిన ముక్కద్దాలు నెంబర్లతోసహా నమోదు చేసుకున్నాడు. మా డాక్టరుగారు ఇంగ్లాండులో నేత్రచికిత్సలో పెద్ద పరీక్షలలో ఉత్తీర్ణుడైనవాడు. నాకు అయినకు చాలా కాలంనుండి స్నేహసంబంధంకూడా ఉంది. కాని, ఏమికారణంచేతనో నేత్రపరీక్ష చేసినందుకు బిల్లుచేయడానికి సాహసింపలేక పోవడం పరేగదా 'మీ 'సులోచనముల' జోడు వారంరోజులలో వస్తుంది. కొబట్టి మరియొకసారి కనపడండి' అన్నాడు నేను ఒకటి వారంరోజులకు డాక్టరుగారిని దర్శించిన క్రిందటిదినమే, ఆయన చేరనే యకాయకి గా పార్శిలు వచ్చింది. పెట్టె తీసి, కళ్లజోడు తుడిచి నా చేతికిస్తూ కళ్లకు తగిలించుకొని చూపండి అన్నాడు. పెట్టె చూస్తేగదా ఎంత చిన్నఅరమైనా మారానికి కూడా స్వప్నంగా కనబడనను, మారాన ఉన్నవస్తువులు బాగా ఆనడంతోనే నాకు కలిగిన పంతోపానికి మితి లేదు. నాకళ్లల్లో నుండే హ్రస్వదృష్టినికని పెట్టి తగిన అద్దాలు తెప్పించి యిచ్చినందులకు డాక్టరుగారికి నా వాత్రజ్ఞత తెలుపుతూ నిలబడ్డాను. డాక్టరుగారు నవ్వుతూ "మీరు జీవితానికి ఉపయోగించే మనుష్యులు. కొబట్టి మీకోసులోచనములు సమర్పించుకునే ప్రివిలేజి నాకియ్యండి" అన్నాడు వేళాకోళంగా. ఇల్లాంటి ప్రివిలేజీలు నానిజీవితంలోని చాలామంది వల్ల మీరు పొందుతూనేయున్నారు. ఇక నేను మీకు ప్రత్యేకంగా ప్రసాదించే దేమున్నదిలెండి' అన్నాను నవ్వుతూను.

మా డాక్టరుగారిచ్చిన 'సులోచనముల' వల్ల నాదృష్టిలో మంచిస్పష్టత ఏర్పడడమే కాకుండా, ప్రపంచాన్ని అంతా మంచి దృష్టితో చూడడము కలిగింది. కొబట్టి నేను మనపెద్దల సుగుణవిశేషాలనుమాత్రమే గ్రహించుకుంటూన్నానంటే, అది నాలోని దోషం ఏకూత్రం అయియుండెదనీ, నేను పెట్టుకొని చూస్తూన్న సులోచనములదైయుండాలనీ మనవిచేసుకుంటూన్నాను. లోకాన్ని కేవలం హ్రస్వ, సత్య దృష్టితో కాకుండా ఉత్తమదృష్టితో చూడగలిగే సులోచనాలను నాకుచితముగా నిర్వహించమే కాకుండా నాకుచితమైన సలహాలను, సహాయమును నెరపుతూవచ్చిన మా డాక్టరుగారికి కృతజ్ఞత తెలుపుతూ ఈనా అద్దాలద్వారా యింకింకంటే మరోవిధంగా జాడజాలనంగులకు శామిత్రులను కుమింపగోరుతున్నాను.

మానవప్రకృతి ద్వంద్వపరిణామమైనదని వేదాంతులు, సిద్ధాంతులు చెప్పుతూనే యుంటారు. ద్వంద్వాతీతమైన మహోత్కృష్టశివపరమావధిని పొందడానికి యోగులు, ఋషులు వేలకొలది సంవత్సరాలనుండి పాటుపడుతూ వచ్చారు. ఆపూర్ణత్వసిద్ధిసంపాదనలో అనుపమమహత్తరమైన విజయము పొందగలిగారో నాబోటిఅల్పజ్ఞు డూహించనగడం అసాధ్యం. మానవుడు తనలోనుండే అనుక్షణక్షణము పోరాడుకొని, లోకోపకారకులు, ఆత్మోన్నతిసాధకులు నగు అమరమధురసుకాలను వృద్ధిచేసుకోవడము, బలపరచుకోవడము ప్రధానకర్తవ్యమే. జీవన, జలప్రవాహముల యొక్క ఉత్పత్తి, గమనవ్యవస్థానములు సమానముగనే యుండునని ఇదివరలో మనవి చేసుకొనే యున్నాను. కొళికి పోయిన యాత్రికుడు గంగానదిలో స్నానంచేసి, అందలి పవిత్రోదకాన్ని తన కలశములలోనికి పట్టి తెచ్చుకుంటాడు గాని గ్రామములోనుండి నదిలోనికి ప్రవహించే మురికి నీటికాలువలలోని నీటిని ఆశింపడు గదా.

మానవప్రకృతి జీవదానవ సంబంధములను ద్వంద్వస్వభావములతో సమ్మిళితమై యున్నప్పుడు, సుందరమైన, సుభావహమైన ఉత్తమగుణాలనే మనము పరిగ్రహించి, శుద్ధవానిని వేల విసర్జించరాదు.

"ఏమోనావుడా! నీవు ఇకిరులలో నుండే నుంచినే వెదుకుకో" అంటున్నాడు శ్రీ దయానందసరస్వతీస్వామి.

వారాంతం

బొంబాయిలో జరగనున్న విక్రమాదిత్య వుత్సవాలసందర్భాన అఖిలభారత గాయక మహాసభ జరుగుతుంది. ఈ 27 నుంచీ ఫిబ్రవరి 1 వరకూ జరుగుతవి.

* * *

తుదకు భారతదేశం దాస్యశృంఖలలు విదిలింపబడినప్పుడు భారతదేశంలో అంతర్యుద్ధాలు చెలరేగితే చెలరేగుగాక! అయినా ఆదేపనిగా సంకెళ్లలోపడివుండే దానికంటే అదే మేలు అని రామకృష్ణమిషన్ కాలేజీవిద్యార్థుల ఎదుట మాట్లాడుతూ చెప్పినట్లు చాంబర్సుబర్గుకుంచి వార్త.

* * *

వైనాలో పాఠశాలలకు సరిపోయిన వసతిగృహాలు లేనందున బడిపిల్లల ఆరోగ్య చెప్పతరం కాదట. పాఠాలు నేర్చే గదుల్లో చెలుతురు ఎక్కువ వుండదట. తినేతిండిలో పత్తువగల పదార్థాలు తక్కువయినవి గనుక చాలా విద్యార్థులకు రంగుభేదం తెలియని అంధత్వం ప్రాప్తించిందట అంటూ వైనాసద్భావ సంఘయుడు డా॥ లెన్‌యువాన్‌గారు నేడి వెనాలో ప్రకటించారు అని లండన్‌నుంచి వార్త.

* * *

బ్లేరియా సైన్యపు రిజర్వులోని ఆఫీసర్లనందరినీ యుద్ధసేవకు పిలిచినట్లు సోఫియా రేడియోప్రకటన. 60 ఏండ్ల వాండ్లనుగూడా రంగంలోకి రమ్మన్నారట.

* * *

పుటకుబడిగల భారత పారిశ్రామికులు కొందరు భారత పారిశ్రామికాభివృద్ధికి ఒక ప్రణాళికను తయారుచేసి ఉన్నారు. ఈ ప్రణాళికను అమలుచేస్తే 15 సంవత్సరాలలో భారతప్రజల జీవితపరిస్థితులు సంపూర్ణంగా మారుతవని బొంబాయినుంచి వార్త.

* * *

పాపజావాన్ (అర్జంటీనా)లో 15 వ తారీకు తీవ్రంగా భూమి కంపించింది. ఈ భూకంపంవల్ల దాదాపు 5880 మానవ ఆస్తి నష్టం అయింది.

గర్భనిరోధము

"ఆరోగ్యకరమగు సంతానము వాంఛించి దీనికి సంబంధించిన పరిస్థితి కాలమందలి నియమములు చేయుచున్నారు. ఇందుకు గ్రంథములో ఇవి ఉచితము సి.8–0. 10 పిల్లలకు.

S. H. KHAN. 42, A. P. Church gate St. Fort Bombay Phone 21343

పూర్వకాలపు వీధిబడిచదువులు

కథలూ - గాథలూ — శ్రీ దిగవల్లి వేంకటశివరావు

TIMES HAVE CHANGED!

TIME-KEEPERS IN

B.C.1400

and in 1944



లేడీ మీనియేచరు "ఏ"
18 క్యా॥ సాలిడ్ గోల్డు, బరువైన కేసు రు. 330



లేడీ మీనియేచరు "బి"
18 క్యా॥ సాలిడ్ గోల్డు, బరువైన కేసు రు. 310



లేడీ మీనియేచరు "సి"
18 క్యా॥ సాలిడ్ గోల్డు, బరువైన కేసు రు. 375

కాలం మారిపోయింది!

చూడటానికి బింకగానే వుండవచ్చును; ఇప్పటికి 3000 సంవత్సరాలకి పూర్వపు కాలపు మనుషులు ఆలోచించి యిట్టి కొలతలు నిర్ణయించి వుపయోగించబడేది. క్రీస్తుపూర్వం 1400 సం॥ ఈజిప్టులోని కీలకడియారం నాటినుండి, నేటి యిలాంటివి అందమగు గడియారాలవరకు కొన్ని శతాబ్దాలు గడిచినవి. గడియారాలు, ఇంకనూ అభివృద్ధిపరచబడుతూ వచ్చిన పనితనం గురించి మరిచిపోయినాము. గడియారం గొప్ప శాస్త్రీయమైన పనితనం కలదనుటకు మంచి నమూనాయైనదానిని చూచుకొనుట అవసరం. అందులో వెస్టెండ్ ప్రశస్తమైనది.

రవాణాలు సరిగా లేకపోయినందున, ప్రకటించిన రకాలన్ని మేము సప్లయి చేయలేక పోవచ్చును. కాని మా స్టాకులోవుండి పాత్యమైనంతవరకు అర్డర్లు సరాసరి గడియారాలు పంపబడుచుండును.

వెస్ట్ ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH Co

BOMBAY • CALCUTTA

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు

నగర ఆఫీసు: 10 సెంట్రోడ్, విజయవాడ. బ్రాంచి ఆఫీసు: 1101, బుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్).

రొమ్ములను క్రుంగదీయు
స్త్రీత్వమును పోగొట్టుకొనుడు

రొమ్ముపరికరములు మీ రొమ్ములను క్రుంగదీయుచున్నవా? మీరు ఎప్పుడు ఎగయుచూనే విధముగ, తల పగలనట్లు పస్థుమంటారా? అయితే త్రిమళంలోని ఆయ్రోణ సుఖకరము, పెప్సును వినియోగించండి.

పెప్సు మీ నోటిలో కరిగి రొమ్ముపానములను పుష్టిగించును. మీరు బ్రావ పిల్చుకొని నప్పుడు అంత మీ జీవితస్థితులలో చూచుకొనిపోవుదు. సూచిగా పెప్సు మీ గొంతున కన్పడుచు కళ్లయును, శిరమును, వస్త్రమును, పోగొట్టును. కొన్నిరోజులనుండి పొగాట్టి త్రాగుటవలన మీ గొంతు పాడయినట్లు చేయును. పెప్సు గొంతును క్రిమి రహితముగ చేసి, జీవితస్థితులను బలపరచును.

ఏజంట్లు:
మెస్సర్సు చాందా అండ్ కో.,
మద్రాసు.

PEPS
విషనివారణ ఆఘ్రాణ సుఖకరము.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

జనవరి 24-తేదీ మొ|| 30-తేదీ వరకు

[అగ్నిశలములను అక్షరాగ్ని, చంద్ర (గోచార) లగ్నములు ననుసరించి గ్రహించవలెను. దశాధిపతుల ననుసరించి ఫలితములు మారవచ్చును గాన వరమప్రమాణములుగ నెంచరాదు.]

గమ్యస్థితి

రవి (మకరం), కుజశనులు (వృషభం), బుధశుక్రులు (ధనుస్సు), గురువు (సింహం), చంద్రుడు (ధనుర్మకరకుంభమీనాల్లో)

ధరలు

(గ్రహబలనీక్షణములననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములు కావు)

పట్టు, ప్రత్తి, (నూలు)

పట్టు ప్రోత్సాహకరము. క్రయవిక్రయములు కొంత తగ్గవచ్చును. ప్రత్తి (జారల్లా) ప్రోత్సాహము తక్కును. దినవారీధరల వ్యత్యాసములు కొంత హెచ్చును. నూలు మందములో నిలిచియుండును.

వెండి - బంగారాలు

చలామణి అస్థిరముగా నుండును. బంగారుకన్న వెండిధరలో వ్యత్యాసములు హెచ్చుగా నుండును.

వాటాలు

చలామణి వారాంతమున కొంత స్థిరపడును.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొల్లుధాన్యములు కొంత తగ్గును. నూనె లూ, పప్పులూ స్వల్పవ్యత్యాసములతో స్థిరముగా నుండవచ్చును.

విశేషములు

27 గురువారం 10 గంటలకు వసతిగృహప్రవేశానికీ, ఔషధసేవకూ, అధికారులనూ గౌరవస్థులను చూడడానికి అనుకూలం.

అగ్నిఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1పాదం,)

ఈవారంలో శుభగ్రహబలం అంతా ధర్మకోణంలోనే యుండడంచేత త్వరపడక గమనించియుంటే మీపురోవృద్ధికి ఉపయోగించే అవకాశాలను చాలావరకు పొందకలుగుతారు. మొత్తంమీద మీ గత పరిస్థితులు పలుమారు సింహావలోకనం జరపడంవల్ల మేలుకలుగుతుంది. కుటుంబపరిస్థితుల్లో కొంతశ్రద్ధ ఎక్కువగా చూపడం అవసరం. ప్రయాణం ముఖ్యకార్యక్రమం 28 లోపుగా ముగించండి.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో ఇతరగ్రహబలం తటస్థంగా వున్నా కుజశనులు ఉద్యమాల్లో మీ తెలివితేటలు కలిగించి కష్టనష్టాలు కలిగిస్తారు. గమనించి వ్యాపారాదుల్లో, అవకాశాలు వినియోగించడంలో త్వరా, సాహసం వదలడంవల్ల మేలుకలుగుతుంది. పరిష్కారాల్లో బంధుమిత్రులతో అభిప్రాయభేదాలకూ, మనస్పర్థలకూ వీలుంటుంది. 23, 24 ఆరోగ్యభంగం. జాగ్రత్త. 27, 28 శుభవార్తమానం, తృప్తి.

మిథునం (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో సప్తమంలో శుభబలం. తృతీయాధిపతి అష్టమంలో అన్నిరంగాల్లోనూ ప్రోత్సాహం కలిగిస్తాడు. తాత్కాలికాటంకాలకు వీలున్నా కార్యక్రమం, పరిష్కారాలూ ముగించకలుగుతారు. ప్రయాణం, స్పెక్యులేషన్ 28, 30 తేదీల్లో లాభకరంగా వుంటుంది. అన్నిటికన్నా ముఖ్యంగా ఆరోగ్య ఆర్థికస్థితులు మేలుగా వుంటవి. స్థిరాస్తివ్యవహారాలు వారాంతంలో మంచిఫలితం ఇవ్వకలవు.

కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో మీవ్యాపార, ఉద్యోగ, కుటుంబ, ఆర్థికపరిస్థితులు ప్రోత్సాహకరం. మీ ఊహలను కార్యక్రమంలోవుంచడానికి వీలుంటుంది. పరిశోధన ప్రయత్నాలూ, పారస్వతయత్నం మంచిఫలితం ఇస్తుంది. ప్రయాణం, కోర్టువ్యవహారాలకీలూ, పరిష్కారాలూ 26 వరకు లాభకరం. శుభప్రస్తావనలుకూడా చేయవచ్చు. 27 నుండి కార్యక్రమం అనుకున్నట్లు సాగదు. మిత్రులు విరుగుకలిగిస్తారు.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో గ్రహబలం అంతా కేంద్రకారణ ఉపచయాల్లోనే యుండడంచేత వృత్తివ్యాపారాల్లో సదవకాశాలు ఏర్పడడానికీ, గమనించి అవకాశం వినియోగించుకోడానికీ వీలుంటుంది. మొత్తంమీద మీ కార్యదక్షతా, నైపుణ్యం అక్కరకు రాగలవు. భావప్రకటన కార్యావసరంలో ఎక్కువ వినియోగిస్తుంది. ప్రయాణం, ముఖ్యపరిష్కారాలూ 25,28 ల్లోపుగా ముగించుకోండి. స్పెక్యులేషన్ కూడా లాభకరం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో వ్యయసుగుపు కొంత అటంకాలు కలిగించినా అనుకున్నకార్యక్రమం వారాంతంలోపుగా ముగించకలుగుతారు. చిన్నప్రయాణం, మిత్రులనుండి శుభలేఖలూ, సామాజిక పరిస్థితులూ ప్రోత్సాహం కలిగించకలవు. ఆముష్మికవిచారానికి, గ్రంథపఠనానికీ, పెద్దలను ఎరిగించడానికీ ఈవారం అవకాశం ఇస్తుంది.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

అష్టమంలో కుజశనులు స్వల్పఅనారోగ్యభంగాన్ని కలిగించినా శుభబలం తృతీయలాభాల్లో వుండడంచేత అనుకున్నవి అనుకున్నట్లు కొంత ఆలస్యంగానైనా నెరవేరుతవి. పారస్వతయత్నం, పరిశోధనలూ ప్రోత్సాహం కలిగించకలవు. ఉద్యోగ అభివృద్ధి ప్రయత్నానికి ఈవారం బాగా వుంటుంది. 29,30 లో ప్రయత్నం లాభిస్తుంది. చరాస్థిరాస్తి పరిష్కారాలు ప్రస్తుతం అపండి.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈవారంలో ధనకోణంలో శుభగ్రహబలం (సుకుపుత్రుల కారణస్థితి) అధికంగా ప్రోత్సాహం కలిగిస్తుంది. కొని సప్తమంలో సజశనులు కుటుంబంలో అనారోగ్యానికి కొనీ, మనోజాగుప్తకుకాని కారకం అవుతారు. వృత్తివ్యాపారాల్లో ఎంత శాంతం వహిస్తే అంత మంచిది. మనోద్రేకానికీ, అప్రస్తుత సాహసంవల్ల ప్రమాదానికీ వీలుంటుంది. ఇతరుల సలహా అక్కరలేని మనోబలం మీకుండి. ఆలోచించకుండా ముందుకు పోవద్దు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈవారంలో వృత్తివ్యాపారాల్లో మీలక్ష్యం గురితప్పదు. సమాజంలో ఆదరగౌరవములు కలుగుతవి. ప్రయాణం, ముఖ్యపరిష్కారాలూ, ఉత్తరప్రత్యుత్తరాలూ 24, 27, 28 తేదీల్లో మంచిఫలితం ఇవ్వకలవు. 25, 26 ల్లో లెక్కల్లో పొరపాట్లకూ, మిత్రులతో అభిప్రాయభేదాలకూ వీలుంటుంది. మొత్తంమీద దర్జాకు లోటులేకుండా జరుపుకుంటారు. 28 శుభవార్త. 30 శ్రమ.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు-

ఈవారంలో మీశక్తి సామర్థ్యాలు ప్రదర్శించడానికి అవకాశాలు అనేకం కలుగుతవి. కొంత పట్టుదలా ఓర్పు చూపంజే మంచిఫలితం కలగడం కష్టం. విద్యార్థులకు చదువుమాత్రం సరిగా సాగదు. వ్యవహారాల్లో మీ తీర్మానం సరిగా వుండదు. స్పెక్యులేషన్, ప్రయాణం 25, 26, 30 తేదీల్లో లాభకరం. బంధుమిత్రులు ఆహ్లాదం కలిగిస్తారు.

కుంభం (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహబలం విపరీతంగా మీ సమయజ్ఞతనూ, వివేకాన్నీ ప్రదర్శింపజేస్తుంది. వెలుతు రుండగానే చక్కబెట్టుకోవడం అవసరం. పైవారంలో గురుబలం అవకాశాలను తగ్గించవచ్చు. ముఖ్యపరిష్కారాలూ, కోర్టు వ్యవహార రాజీలూ 24, 27, 28 ల్లో ముగించ యత్నం చేయండి. శుభవార్త వస్తుంది. స్పెక్యులేషన్ లాభకరం.

మీనం (పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈ వారంలో మీరు ప్రయాణం చేయవలసియుంటే వీలయినంత త్వరలో మరి రాండి. కుటుంబ ఆర్థికఉద్యోగాల్లో మార్పు లేమీ కాన్పించవు. స్పెక్యులేషన్ తలపెట్టవద్దు. కోర్టువ్యవహారాల్లో తప్పుతుచూర్ణం కొక్కంజే ప్రతికూలం రాజీకి రారు. చరాస్థిరాస్తి పరిష్కారాలు తాత్కాలికంగా మానండి. భారీగా వ్యాపారాదుల్లో పోవద్దు 27, 28 ల్లో కార్యక్రమం నిలుస్తుంది.

మీ శరీరమును మిసమిసలాడునట్లుంచుకొనుడు...

పియర్సు సౌందర్యచికిత్సా రహస్యము సర్వసాధారణమైనదే. మీ చర్మాన్ని శుభ్రమొనర్చి మృదులపరచి, బలపర్చును. పియర్సు యొక్క పుష్కలమైన నురుగు మీ రోమ కూపాలలోకి చొచ్చుకుని, వాటిలోని కల్మషాన్నంతా పోగొట్టును. అందులో కలసిన గ్లిసరిన్ మీ శరీరానికి హాయిగొలిపి, సూక్ష్మమైన పరుళ్లను పోగొట్టును. చర్మానికి క్రొత్త అందమును, మృదుత్వమును చేకూర్చును. అటుపైన పియర్సు, మనోహరమైన సువాసనను, చలువదనాన్ని కలిగించును.

పియర్సు సబ్బు



TG/ 29-168 A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND

బయో - టోన

మీబిడ్డల ఆరోగ్యమునకు

దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముకపుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాఛార్జి అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తరప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.

ROY & COMPANY.,
Princess Street, Bombay 2.



వీరాంధ్ర వర్ధంతి

శ్రీ కవిరాజు రామస్వామిచౌదరి

వీరగంధము తెచ్చినవారము
వీరుడజ్వరతో చచ్చెడి
పూనిపోరును, మెడనుపైతును
పూలదండను భక్తితో

ఈ పాట ఇనక ఉప్పుసత్యాగ్రహంలో జైల్లో ప్రార్థనసద్యంలాగా మారుమ్రోగుతూండేది. బదవరాజు అప్పారావు కొన్ని గాంధీపాటలు వ్రాశాడు. ఇది ఆయనదేనని చాలామంది అనుకున్నారు. అప్పారావుపాటల్లోలేని సంపూర్ణ పౌష్టవం దీంట్లోఉంది. కొంతమందిమి కొదనుకున్నాం. శ్రీ త్రిపురనేని రామస్వామిచౌదరిగారిదనీ తెలియవచ్చింది. నిజం తెలిశాక బ్రహ్మానందపడ్డాము. రామస్వామిచౌదరిగారి కావ్యాల్లో ఏవి ఉన్నా పోయినా (ఏవీ పోవు, మాట వరసకు అన్నాను) వీరగంధంపాట ఒక్కటే తెనుగువాళ్లను సర్వదా, సర్వథా ప్రలోభన చేస్తూవుంటుంది గంగలాగు.

రామస్వామిచౌదరిగారిని లెట్టమతస్థుడనీ, ఎరుగుదునానీ బ్రాహ్మణద్వేషిఅనీ నాదగ్గర అన్నదాళ్లనుకూడా నే నెరుగుదును. నాసమ్మకం ఏమిటంటే — ఆయనవాకాకు తట్టుకోలేక—ఏవిధంగానూ చిత్తు చెయ్యలేక, పుత్రోపమం తీరడానికి ఆయన్ను అల్లా నిందించి ఉంటారు.

కవిగా చూద్దామా ఒకటోనంబరు కవితవారిది. కొదనడానికి సుతరామూ వీలు లేదు. అంతకట్టుదిట్టంగా వ్రాయగల్గిన పోమా పోమీలు మరెందరో లేరు. నాకు తెలుసు. సంస్కర్తగా చూద్దామా ఆయన చూచిన చూపు, వేసినత్రోవా, చెప్పిన హితవూ, చేసిన వాదమూ అన్నీ ప్రత్యక్షజగత్తుకు కలిసివచ్చేవి. భావకవిత్వములాగు ఆనోమాన యానందంలో Dream చేసే సోదరులకు మరి ఎల్లా రుచిస్తుంది? ఆలోచిస్తే వారు అల్లా అవడమున్నూ తమ తమ జీవితాలను క్షోభపెట్టుకోవడమున్నూ.

ఆధోముఖైవైవ కదాపికుంభే

ధాతాప్యలం స్థాపయితుం జలంస్యాత్

అన్నాడు కవి. వారి నల్లా వదులుదాం. పురాణాలను ఎరిగించడంగా కనబడే ఆయన ఉద్యమంలో బోలెడు లోక శ్రేయస్సు వుంది. దాన్ని కాదు అనలేము. దాన్ని సజావుగా తిలకించలేక పోయినాము అని కూడా అనవలసి వస్తుంది. కాలానుగుణ్యంగా వచ్చినది కనుకనే ఆయన మాట చేదు రేపు ఎంత లాభించి లాభిస్తుందో చూస్తూ చూడగలం. కవిరాజుగారు ఇంకా చాలా చెప్పకుండా, వ్రాయకుండా కీర్తికాయులు విపోవడం తటస్థించింది. 'నన్నయ్య భట్టయ్యమీద వారు అనుకున్నది కూడా మనకు దక్కలేదు. దక్కవలసిన చాలా పోయిందే అని విచారించుతూ, దక్కినదాన్ని భద్రపరుచుకుందాము.

శ్రీ న్యాయపతి సుబ్బారావు

ఆంధ్రదేశంలో రాజకీయాలకు శ్రీ న్యాయపతి సుబ్బారావుపంతులుగారిది సుస్థానము. వారి జీవితములో ప్లీడరీ ప్రాక్టీసున్నా ప్రజాసేవా కాళిదాసు చెప్పినట్లు 'సమమేవ సమాక్రాన్తము' లయినవి. న్యాయశాస్త్రవాదములలోనూ, న్యాయాధికారులను పోషించడములోనూ వారు స్థితప్రజ్ఞులు. పదిసంవత్సరాలు గవర్నమెంటు

లీడరుగా పనిచేశారు. వుద్యోగవ్యామోహం లేదు గనక న్యాయపీఠాన్ని ఎక్కలేదు. అంతే, వారి ప్రజాసేవాభిలాష అపారమయినది. వీరేశలింగంపంతులుగారి సంఘసంస్కరణోద్యమానికి వీరు కుడిభుజము. ఆంధ్రవాఙ్మయాభివృద్ధికి 'చింతామణి'ని స్థాపించారు. 1892 లో మద్రాసు కౌన్సిలు స్థాపించడం అయింది. అప్పుడు తమ ఉద్యోగానికి రాజీనామానిచ్చి శాసనసభలో ప్రవేశించారు. 1893 మొదలు '99 వరకూ అక్కడ వీరు ప్రజాసేవ చేశారు. కాంగ్రెసు స్థాపించబడినప్పటినుంచీ కాంగ్రెసు సేవ చేస్తూనే వచ్చారు 1898లో చెన్నపట్టణంలో జరిగిన కాంగ్రెసు మహాసభకు ఆంధ్రభీష్ముల్లే ఆహ్వానసంఘాధ్యక్షులు. సంయుక్తరాష్ట్రాలలో మాలవ్యాగారిలాగానూ, బంగాళంలో సురేంద్రనాథ్ బెనర్జీగారివలెనూ, బొంబాయిలో వాచాగారివలెనూ భారతీయ వ్యక్తిగా పరిగణింపజిడి తమ కన్నతల్లి (ఆంధ్ర) దేశానికి ప్రతిష్ఠనార్జించినవారు.

1918 మొదలు నాలుగు సంవత్సరాలు కాంగ్రెసుకు జనరల్ సెక్రటరీగా వుండి దేశమంతటా సంచారం చేసి కాంగ్రెసును బలపరిచారు. తమ కార్యనిర్వహణశక్తిని చాటారు. 'హిందూ'పత్రికా స్థాపకుల్లో వీరు ఒకరు.

శ్రీ గిడుగు రామమూర్తి పంతులు

వీరికి చిన్నతనంలో తండ్రి గతించారు. 18 వ సంవత్సరంలోనే పల్లాకిమిళిలో ఉపాధ్యాయులుగా ప్రవేశించారు. స్వయంకృషివల్ల బి. ఏ. రాజధానిలో రెండవవారుగా ఉత్తీర్ణులయినారు. పారితోషికాలు ఎక్కువగా సంపాదించారు. పూర్వకళింగసామ్రాజ్యానికి రాజధాని ముఖలింగమని వారు కనిపట్టి ప్రచురించారు. సవరజాతులకు లిపిని, వ్యాకరణమును, నిఘంటువులు తయారుచేసి ఇచ్చారు. కళాశాలలో గ్రీకు రోమనుచరిత్రలు బోధించేవారు. అంతటితో ఆగలేదు. జీవితాంతమూ యావదాంధ్రదేశానికి ఉపాధ్యాయత్వమే చేశారు. రామమూర్తి పంతులుగారు ఏ పనైనా ప్రారంభించారు అంటే- అది పూర్తి అయ్యేదాకా నిద్రపోరు. హరిశ్చంద్రులు అడ్డము వచ్చినా ఆగదు. అది ఆయన స్వభావం. ఏట్సు అనే కొరవిళాపట్నం స్కూలు ఇన స్పెక్టరు. తెలుగు నేర్చుకొంటామని ప్రయత్నించాడు. తెలుగులో వ్రాసేదొకటీ, చదివేది మరొకటీ. మార్చి చెప్పుకొనేది ఇంకొకటీ. ఇలాగా ఉన్న తెలుగు పరాయివాడికి సాధ్యమయ్యేటట్లుగా తోచలేదు. ఈ విపరీతావస్థ ఎందుకు వచ్చిందో తెలుసుకు గవేషణ ప్రారంభించాడు. ఇది రామమూర్తి పంతులు దాకా వచ్చింది. రామమూర్తి పంతులుగారు వాఙ్మయ సముద్ర మథనానికి పూనుకొన్నారు. తిరుగుడు తెలిసింది. అపమార్గాన్ని తెలుగు ఎలాపట్టిందో సంతులు నిర్ణయించుకున్నారు నీతిచంద్రికతో యిది ప్రారంభం అయింది.

వ్యావహారికాంధ్రము ప్రచారమై పాడుకుపోతే- పాఠశాలలలోనూ ప్రబలమయితే తమ వృత్తికి భంగంవస్తుందని పండితులు భయభ్రాంతులై ప్రతిఘటించారు. తెలుగు భాషకు ముప్పు రాబోతున్నదని వారు గగ్గోలు చేశారు. దేశం అంతా విద్యావిరీతము కావాలెననీ అందరూ అక్షరాస్యులు కావలెననీ, తద్వారా యావదాంధ్రజాతి బాగుపడుతుందనీ జాతి మేలు కోరిన రామమూర్తి పంతులుగారిని చులకన చేయడం ప్రారంభించారు.

శ్రీరామశర్మమూర్తి పంతులుగారి వాదము సర్వాంగీకృతమైనది. విశ్వవిద్యాలయంవారు ఆదరించకున్నా ప్రజానీకము అంతా ఆదరించినది. రామ్మూర్తి పంతులుగారు తమ ఉద్యమవిజయమును తాము కళ్లారా చూచినారు. 1940 జనవరి 22 న మద్రాసులో వారు పరమపదించారు.

జ. ర.

సామెతల సంగ్రహము

శ్రీ తెనాలి రామకృష్ణారావు

గతవారము ఆంధ్రవారపత్రికలో శ్రీ జయంతి కుమారస్వామిగారు వ్రాసిందే చూశాను. చాలా సంతోషించింది. "ఒకలక్ష సామెతలు వాసంగ్రహములోనికి చేరేవరకున్ను అంబుధిస్నానమునుచేసేది లేదని మహాసంకల్పము చేసుకొన్నాను." అనుశ్రీ చిలుకూరి వారాయణరావుగారి వాక్యమునందలి 'లక్ష' న్ను చూచి చెదిరిపోయిన ప్రసంగముగా వాకుతో చినది. శ్రీ కుమారస్వామిగారు, అట్లు ఏల చెదిరిరో తోచదు. సామెతలను లక్షచేర్తునని నారాయణరావుగారి మాటగా కన్పడుచున్నదిగాని పద్యపాదములను, అర్థాంతరన్యాసాదులను చేర్తునని వారెక్కడను అన్నట్లు తోచదు. అట్టిసూచనకూడ మనము వారివ్రాతనుంచి Draw చెయ్యలేము.

సామెతలు మనభాషలోఉన్నవాటినిపట్టి చూస్తే-చిన్నవాక్యములు, సమానమగు తూకము, యతితోనో, ప్రాసయతితోనో స్థలనియమము లేకున్నా (ఇది ఒక్కటే పద్యభాగాలను అర్థాంతరన్యాసలను చేరుచేస్తుంది)కోపూపు తెచ్చుకోవడము మన సామెతలలో కనబడు విశేషగుణములు. అట్టివాటిని మనము సామెతలనుగా పరిగణిస్తున్నాము.

సామెతలనే వారు సేకరిస్తారనీ, సంధానంచేస్తారనీ అనుకోలం ధర్మము న్యాయముగానీ 'లక్ష'కోసం భిక్షమెత్తినట్లుగా అర్థాంతరన్యాసాదులను వారు సేకరిస్తారు అనుకోడము సుతరామున్నూ యుక్తముగా తోచదు. శ్రీ కుమారస్వామిగారు ఎందుకు అలా అనుకున్నారో మరి?

"ఈ సామెతకోసము ప్రపంచవాఙ్మయ భాషలలోని సామెతల వాఙ్మయము అంతటినీ చూచినాను. ఆయా ఇతరభాషలలోనికి సామెతలకు సరిపోయే తెలుగు సామెతలను చేకూర్చుకొనడానికే యీయితర భాషాకృషి అంతా" యిపి శ్రీ చిలుకూరి వారాయణరావుగారి వాక్యములు. వారు ఎంతసేపూ సామెత, సామెత అంటూ సామెతల విషయమే చెబుతున్నారుగానీ మరోవిషయం చెప్పటంలేదు. అలాంటప్పుడు ఎందుకు వారిని అనుమానించాలో వారు బోధపడనియ్యలేదు. వారు సామెతలనే సేకరిస్తారు. అర్థాంతరన్యాసాదులతోలికి పోరు. అట్టివారిని 'తస్య పూరణే డబ్'గా యిందులో చేర్చరు. అని అనుకోవడమే యుక్తముగా తోస్తుంది. పైగా సామెత వేరు, అర్థాంతరన్యాసము వేరు. సామెతకున్నవ్యాప్తి, మిదలయినవి అర్థాంతరన్యాసలకెక్కడివి? వారాయణరావుగారు చేసిన భాషాసేవకులు, భాషాపేత్తలు. అట్టివారు సామెతల సంగ్రహములోనికి సామెతలు కానివాటిని, సామెతలుగా లోకము పరిగణించనివాటిని చేరుస్తారని అనుకోటము ఎందుకో బాబుద్ధికి సబబుగా తోచుటలేదు.

ఊళ్లో ముచ్చట్లు

అసలు పేరు బ్రాహ్మణమతం. అమలులో ఉన్న పేరు హిందూమతం.

అయితే, ఒక్కవిషయం ఆలోచించాలి. ప్రతిమతంలోను ఏదో కొంత వేదాంతభాగం ఉంటుంది. కంటికి ప్రత్యక్షంగా కన్పించని జీవాత్మపరమాత్మతత్త్వవిచారణ ఉంటుంది. అగోచరమైన ఆగాడవయావస్థా పరోక్షమైన పారమార్థికవిషయం కాని, ప్రత్యక్షంగా అమలులో ఉండేకర్మకాండ కొంత ప్రతిమతంలోనూ ఉంటుంది. మోక్షమనేది ఎవరికి వారు సాధించి సిద్ధిపొందవలసిన విషయం. కర్మకాండ అనేది సంఘానికి సంబంధించిన సమష్టిశాసనం. పరోక్షమైన మోక్షసాధన వ్యక్తికి సంబంధించినది. మతసంబంధమైన ఆచారవిధానాలు, కట్టుబాట్లు సంఘానికి సంబంధించినవి. ఇదే ప్రతిమతానికీ ప్రత్యక్షంగా ఉన్నటువంటి బాహ్యస్థూల స్వరూపం.

అవిధంగా కాకుండా రష్యాలో ఉన్నట్లుగా, "నా సొత్తు" అనే అధికారానందం లేకుండా, "నా సొత్తుకు నా బిడ్డలు వారసులు" అనే భావం లేకుండా, సర్కారువారి సర్వాధికారంక్రింద సర్వస్వామ్యరహితంగా దారేమణ, పుత్రేమణ, ధనేమణ తాపత్రయం లేకుండా నిష్కామకర్మ చేస్తూఉంటే సంఘం సుఖంగా ఉండదా అని ఒక కమ్యూనిస్టుసోదరుడు ప్రశ్నించాడు. అయితే ఆదేశంలో అందరూ స్వార్థపరిత్యాగులై "నీ" "నా"అనేదే లేకుండా, అద్వైతానందపరబ్రహ్మ సాక్షాత్కారం పొందినారా? పొందుతున్నారా? అదే సందేహంగా ఉంది. అటువంటి కమ్యూనిస్టుల ప్రభుత్వానికి సామ్రాజ్యకాంక్ష అనేది ఉండకూడదు అనుభవం. నిజం నిలకడయినదాగాని తెలియదు. రష్యా-హోలెందు తగాదా ఒక మూల జరుగుతూఉంటే అవిమయం ఇప్పుడు నర్చించకూడదని మొన్న కామన్సుసభలో బ్రిటిషువి దేశాంగమంత్రియైన యీడెనుగారు అన్నారు.

కమ్యూనిస్టుల ధనేషణాసంగతి అట్లా ఉంచండి. అని యుద్ధానంతరం విమర్శించవచ్చు. ఆశ్రమచతుష్టయం లేకుండా సంసారులందరూ సామ్యవాదులై నంతమాత్రంచేత నే అద్వైతసిద్ధి సాధించగలరా? అదే అనుమానంగా ఉంది. అయితే, చాతుర్వర్ణవిభేదంకూడా లేకుండా అందరూ క్షత్రియులైతే మంచిదా? అందరూ నిర్బంధసైనికశిక్షణ పొంది రణధీరులై సమరావేశంతో ఉండడం మంచిదా? ప్రజలందరూ వర్తకులై కృషివాణిజ్యకర్మకారులై ప్రపంచాన్ని ఉద్ధరించేది సుత్తికొడవలి తప్ప మరొకటి లేదని దానికే ప్రాణప్రతిష్ఠచేసి సుత్తికొడవలిధ్వజం చేతిబట్టి దానినే సమస్తలోకమోక్షసాధనంగా ఆరాధించడమే లోకకారకమంత్రమా? సుత్తికొడవలి చేతిబట్టిన కర్మకారులైనప్పటికీ, కమ్యూనిస్టుకామ్రేడులు కష్టించి పనిచేసేవాళ్లే నన్నీ కమ్మరులేకాని సోమరులు దిమ్మరులు కారని సంతోషించవచ్చు. కాని, మొన్న బెజవాడలో కమ్యూనిస్టులుకొందరు లాటీలు చేతిబట్టి తమ ధాటీమాపించడంవల్ల కమ్యూనిస్టులకు అరెస్టులు ప్రాప్తించాయి. పోలీసువారు ప్రయోగించే లాటీలనే కమ్యూనిస్టులే ప్రయోగించారుట. కామ్రేడులంటే ఎటువంటివారో చాలా కొలంవరకూ బోధపడేటికాదు. ఒకపాతికేళ్ల క్రిందట ఇండియానుంచి ఇంగ్లాండు వెళ్లితే, ఒక దొరసాని "జనానా" అంటే ఏమిటి? అని అడిగింది. అది జనానా (అంతఃపురం) వంటి ఒక రకంపురు అని అర్థం చెప్పాడు. కామ్రేడు, అంటే ఏమిటని ఒకన్నే హితుణ్ణి అడిగితే, నేనేమి, మూరెడువాలైన కామ్రేడుకూడా కొన్ని టర్లలో వ్యక్తిపస్తరించి పెరుగుతూ ఉన్న వృక్షవిశేషం అన్నాడు. కామ్రేడులాటలు లాటీలకు బాగా పనికివస్తా యన్నాడు. అతడు పెట్టి అజ్ఞాని అనుకున్నాను. కాని, అజ్ఞాన మేమో ఇప్పుడు బోధపడింది.

భావసంచారి

స్వస్తికా బ్రాండ్ బండిటైర్లు

"ఖడ్గమృగము చర్మమువలె గట్టిగానుండును. టెన్నిసు బంతివలె పైకి ఎగురుచుండును". యెక్కువకాలము పని చేయును. మీ టాంగాకు అమర్చినచో ప్రయాణం సుఖయానంగా నుండి, నమ్మకంగా ఎక్కువకాలం పనిచేయును.

అంతేగాక అవి చౌకకూడాను!

మీ టాంగాకు యీ బ్రాండ్ టైర్లను వేయించండి.

(గతుకులుగల లేక నున్నని రోడ్లమీదకూడా ప్రయాణం సుఖంగా నుండును.

The East India Rubber Works Ltd,
Anarkali, LAHORE. : : Head Office: CALCUTTA.

అత్యద్భుత జ్యోతిషము

ఒక అచ్చాఫీసువారుపోయి హస్తరేఖలు స్పష్టముగా కనబడునట్లు 2 అరచేతిముద్రలు పంపినచో జనన తేదీ, లగ్నము, రాశి, అంశ, దశా శేషములు సరిగా వ్రాసి 12 భావఫలములు అనగా తన్వాది 24 ఫలములకు రు 8-6-0 లు అనను. అందుకు అడ్వాన్సు రు. 4/ ముందు పంపవలెను. వెంటనే జనన తేది వగయిరాలు కనిపెట్టి దాఖలాకొరకు 4 లేక 5 ఫలములు ముందు పంపబడును. అని వచ్చిన పిమ్మట 24 ఫలములు వ్రాసి కొదువరు 4-6-0 లకు వి. పి. గా పంపబడును. హస్తరేఖలతోబాటు యించుమించుగా వ్రస్తుతపు వయస్సు కూడ పంపవలెను. హస్తరేఖలుస్పష్టముగా పంపనివారు మా గ్రామముకు పిలువబడుదురు.

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురము & పోస్టు, (వయా) తణుకు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, తూ॥గో॥ జిల్లా

జ్వరమునుంచి కాపాడుకొండి!

కార్నిక్

ఏగ్యూ మిక్సర్

మన్యజ్వరము, మలేరియా, వంతుజ్వరము మొదలైనవాటిని పోగొట్టుటకు ప్రసిద్ధమైన ఔషధము. కేవలం 2, 3 డోసులు తీసుకొన్నంతమాత్రముననే జ్వరమువదలి, రోగికి విశ్రాంతికలుగుతుంది.

కార్నిక్ బ్రదర్సు, వీ. పీ. రోడ్, బొంబాయి. 4.

అమర్‌చెంద, శోభాచెంద పి. టి. మద్రాసు

నరములు!

జీవితం, నిరంతరం, ఆలసట, ఆందోళనగా వున్న యీ రోజులలో మీ నరాలు దృఢంగా వుండాలి.

అశ్వన్

ఉత్కృష్టమైన బలవర్ధకమైనది. ధాతుపుష్టి నిచ్చును. శరీరానికి మనస్సుకు ఎంతకష్టం కల్గినా మంచిబలము కలిగించు దివ్యౌషధము.

నేడే ఒకసీసా తెచ్చుకొని దీర్ఘప్రయోజనము కొనుడు.

పిల్లలకు, పెద్దలకు, రోగులకు తగినపని చేయును.

బెంగాల్ కెమికల్ ప్రొడక్ట్స్

ఏజెంట్లు: ఎస్. దేశాయ్ గౌండర్ & కో, 41, బందరుపేధి, మద్రాసు.

బహిష్టు నెలతప్పడమైనా నిలిచిపోయినదో లేదంటా, యథాప్రకారం ఋతుస్రావమునకేకూర్చును. నతనానిరోధానికూడా పనిచేస్తుంది. కూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొదటిస్వీకరణకు ప్రత్యేకముందు రూ. 5/- వి. పి. అ. 12 వేరు.

Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.

పోస్టులు:—మెడికల్‌షాపు, గుంటూరు.

ఆతంకనిగ్రహ మాత్రలు

జీవనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యనష్టము, అకాలములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషములు నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటులైన యీమాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తినొందుడు

32 మాత్రల డబ్బీఖరీదు రు. 1/4-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—త్రినివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్డు, బెజవాడ. నీలం & కో, మైన్‌రోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యన్. శర్మ, రాజమహేంద్రవరము.

శ్రీపతీస్ సుధ

సమస్తగర్భాశయ వ్యాధులను అద్భుతముగా కుదిర్చి బలమొసంగును

అత్యవసరము

ఒక సీసా రు. 2/14/- పోస్టేజి ప్రత్యేకము.

శ్రీపతి ఫార్మసీ, రేవల్లి.

పూర్ణచంద్రోదయము

అత్యద్భుత బలవర్ధక రసాయనము. క్షయ, శ్వాసకాసలు, శుక్లనష్టము, నరముల బలహీనత, పురాణజ్వరము, శరీరము ఆరిపోవుట మొదలగునవి హరించి ధాతుపుష్టి బలము తేజస్సు కలిగించును.

60 మాత్రలు రు. 12-8-0 పోస్టేజి రు. 0-12-0

చరకాశ్రమము

92, అగ్రహారం :: గుంటూరు.

ఆరోగ్యమందిరము

సర్కసు మైదానము
గవర్నరుపేట — బెజవాడ.

ఈ యుద్ధము సుగిసేవరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి.సి.యం., భిషగ్రత్న గారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివసించుటకు చక్కని సదుపాయములు గలవు.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లగ్రాదిక

ఆంధ్రపత్రిక

ఒకు లేయవి యొప్పరించిన, నరవర! యుప్పియము తన మనంబున కగు దా, పొరులకు నవి నేయకునికి, పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.

(మహాభారతము)

1944-వ సం॥ జనవరినెల 23-వ తేది ఆదివారము

క్రిప్సు రాయబారం ఎందుకు భగ్నమైంది?

క్రిప్సు రాయబార నాటకము ముగిసి రెండేళ్లవుతున్నా, అతని రాయబారము భగ్నమవటానికి కారణమేమయి యుంటుందనే ప్రశ్నకు ఇంతవరకు సంతృప్తికరమైన సమాధానం రాలేదు. అనేక మంది అనేక విధాలుగా చెబుతున్నారుగాని, ఇదిగో ఇది కారణమని బల్లమీద గుద్ది చెప్పి ఒప్పించగలుగలేదు. బహుశః శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు చెప్పినట్లు ఏ వంద సంవత్సరాల తరువాతనో బయటపడితేపడవచ్చు. కాని వెనుక, భారత ప్రభుత్వ హోంమెంబరుగానూ, పంజాబు గవర్నరుగానూ యున్న, సర్ హెన్రీక్రెయిక్‌గారు, సర్ స్టాఫర్డు క్రిప్సు సంస్థానాధిపతులతో, చెప్పినవి వారిని బెదరగొట్టినవని, అందువల్ల క్రిప్సు రాయబారము భగ్నమైనదని లండను ఈస్టు ఇండియా సంఘమునం దిచ్చిన ఉపన్యాసము అర్థమిచ్చుచున్నది. "మేము భారతదేశాన్ని విడిచి వెళ్లబోవుచున్నాము. మా బాధ్యతలన్నీ వప్పగింత చేయదలిచినాము. కాబట్టి ఇహమీదట మీరు కాంగ్రెసుతో వ్యవహరించవలసియుంటుంద"ని సర్ స్టాఫర్డు క్రిప్సుగారు సంస్థానాధీశులతో అన్నట్లును, వారు (సంస్థానాధీశులు) తమతో ఈ విషయము చెప్పినట్లును సర్ క్రెయికుగారనుచున్నారు. తాము అలా చెప్పలేదని సర్ స్టాఫర్డు క్రిప్సుగారు అనుచున్నారు. మరి ఇది కట్టుకథో లేక పట్టుకథోగాని సర్ స్టాఫర్డుగారు మాత్రము అలా అనినట్లును, దానికి సంస్థానాధీశులు భయపడి రాజప్రతినిధివద్దకి వెళ్లి మొరపెట్టుకొనినట్లును రాయబార కాల అంతరంగిక రహస్యములు తెలిసిన పత్రికా విలేఖరులు, రాయబారం ముగిసిన తరువాత, ఇపుడు కూడ తెలుపుచున్నారు

సర్ స్టాఫర్డు క్రిప్సుగారి చిరకాలమునుంచీ కూడ భారత సమస్య ఎడల, శ్రద్ధాభిమానములు చూపుచున్న ఆంగ్లవ్యక్తి. ఆయనకు భారతసంస్థానముల విషయమయి వ్యక్తియుతమైన అభిప్రాయములున్నవి. 1939 సం॥లో ఆయన ఈ దేశం వచ్చినపుడు సంస్థానములపై ముచ్చటిస్తూ "బ్రిటిషువారు భారతదేశానికి స్వాతంత్ర్య మిచ్చినపుడు పారమవుంటనీ అనేది అంతరించి పోతుంది. సంస్థానములు ప్రపంచ ఉద్యమములకు దూరంగా ఉండకీపు. కాబట్టి సంస్థానములందు బాధ్యతాయుత ప్రభుత్వముండుట యావద్దేశ రాజకీయ అభివృద్ధికి అవసరము. పారమవుంటనీ అధికారములన్నీ ఘడదేమనులో ఇమిడిపోతాయి." అని అన్నారు. "సంస్థానములలో రాజ్యాంగ పరిపాలనా ప్రభుత్వము ఏర్పడటము అనేది చరిత్రబద్ధమైన పరిణామమని" కూడా అన్నారు. ఇలాంటి తమ అభిప్రాయములను పురస్కరించుకొని, దేశంలోకల్లా కాంగ్రెసే రాజకీయంగా శక్తివంతమైనదని ఎంచి యుండుటచేతను, (మొదటి నుంచీ కాంగ్రెసువారికే రాయబారములందు ప్రాముఖ్య మిచ్చారనీ, సర్ సప్రూ మొదలయిన కాంగ్రెసేతరులు అన్నారు కూడా.) కాంగ్రెసు, సంస్థాన రాజ్యాంగ సమస్యలందు మొదటినుంచీ శ్రద్ధాసక్తులు ప్రదర్శించటంచేత, లాంఛనపదజాలం ప్రయోగించకుండా మోటుగా సలహా ఇచ్చియుండవచ్చును. ఇదేవిధంగా యూరోపియను వర్తక సంఘంవారికి కూడా చెప్పినట్లు అపుడనుకున్నారు. కాని సర్ స్టాఫర్డు రాయబారము భగ్నమవటానికి ఇది కారణమని చెపితే అది సాహసమేగాక, ఎజకారణం మరుగుపరచి బాధ్యతి మరొకరి తలకు చుట్టట మవుతుంది.

ఎందువల్ల నంటే సర్ స్టాఫర్డు తాను తెచ్చిన సూచనలను 194 మార్చి 29 న బహిరంగపరచినాడు. ఆ నాడు పత్రికాప్రతినిధుల సమావేశంలో, ప్రశ్నలకు సమాధానమిస్తూ, యుద్ధానంతరము ఏర్పడే భారతసమాఖ్యలో, సంస్థానములు చేరి తీరవలెనని బలవంతపెట్టరని, కాని వారిని చేరమని కోరితే కోరవచ్చుననీ, చెప్పిరి. అది యుద్ధానంతర విషయము. అంతేకాక ఈ సూచనల ప్రకారము సంస్థానముల సంధిపత్రములు పునర్విమర్శ చేసి కొనవచ్చునని యుండనేయున్నది. ఇంకా "బ్రిటిషువారి నుండి అధికార బాధ్యతను భారతీయులకు వప్పగింత చేయడము మూలమున వచ్చే విషయములన్నిటిని గురించికూడా, రాజ్యాంగమును నిర్ణయించే సంస్థకును, సార్వభౌముని ప్రభుత్వమునకునూ జరిగే ఒడంబడికయందు చేర్చబడుతాయ"ని కూడ ఉన్నది. అలాంటపుడు మరొక ఋజువు లేకుండా, సంస్థానాధీశులు తమతో అన్నదే శతవిధాలా సత్యమేనని నమ్మి సర్ క్రెయిక్‌గారు నిందవేయటం సవ్యంగా లేదు. సంస్థానాధీశులు తమ విషయములను గురించి ఎన్నివిధాలుగా ప్రశ్నలు వేసిందీ, వాటికి సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ఏవిధమైన సమాధానములు చెప్పినదీ శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు సర్ క్రెయిక్‌గారి ఉపన్యాసమును విమర్శిస్తూ ఇచ్చిన స్టేటుమెంటులో వివరంగా తెలిపినారు. ఇక యుద్ధసమయంలో ఏర్పాటును గురించి క్రిప్సు సూచనలలో అధికారం వప్పగించే ఏర్పాటు ఏమీ లేనే లేదు. అందువల్ల నే కాంగ్రెసు రాయబారములు సాగించి, ఒప్పందలకు రాకపోవుటవల్లనే ఆ సూచనలను తిరస్కరించినవిషయం జగద్విదితం. కాబట్టి "క్రిప్సు రాయబారము ఎందుకు భగ్నమైనదన్నది" ప్రశ్నగానే యుండుంది. కాని భగ్నమవటానికి కారణమెవరైనప్పటికీ యుద్ధమంత్రివర్గము సర్ స్టాఫర్డు క్రిప్సుగారికి, ఈ సూచనలను ప్రథమంలో ఇచ్చి పంపినపుడు, ఆతనికి సమాధానానికి అవసరమైనట్లు సూచనలను మార్చుటకు విచక్షణాధికారము ఇచ్చినట్లర్థమవుతుంది. 1942 మార్చి 29 నాడు ఆయన పత్రికా ప్రతినిధుల సమావేశంలో, తాను ప్రథమంలో తీసికొచ్చిన ముసాయిదారు ఆనాడు ప్రకటించిన దానికీ భేదమున్నదని చెప్పుతూ తాను భారతదేశానికి వచ్చిన తరువాత కొన్ని మార్పులు చేశానని నారు. అయితే ఇది ఆఖరు రూపమేనా అని ప్రశ్నిస్తే "ఇవ్వాళ్టికి ఇంతే" అన్నారు. డిఫెన్సు విషయములో తప్ప మిగత వాటిలో సాధ్యమైనంతవరకు, అధికారము భారతీయులకు వప్పచెప్పుట ఆ పత్రము ఉద్దేశమని చెప్పటమే కాక, రాజప్రతినిధి కార్యవర్గము క్యాబినెటుగా వ్యవహరింపవచ్చునని రి. ఇదే విషయము మొదట కాంగ్రెసు నాయకులతో చెప్పియుండవచ్చును. లేకపోయిన ఆయన ఉత్తరమునకు 1942 ఏప్రియలు 11 న కాంగ్రెసు అధ్యక్షుడు సమాధానమిస్తూ, "ముఖ్యంగా మీ ఉత్తరంలోని చివరి భాగం మాకు ఆశ్చర్యం, బాధ కలిగించినవి. మన రాయబారములు సాగినకొద్దీ బ్రిటిషు ప్రభుత్వము వైఖరిలో సుముఖత్వము సన్నగిల్లుతున్నట్లున్నది. మీరు మాకు ప్రథమ సమావేశంలో చెప్పినదానికి ఏదో అర్థమన్నా చెబుతున్నారు, లేకపోతే కాదంటున్నారు. జాతీయ ప్రభుత్వం ఏర్పడి, అది సమష్టి పద్ధతిమీద పనిచేస్తుందనీ, రాజప్రతినిధి అధికారము, ఇంగ్లాండులో రాజుకు, మంత్రివర్గమునకు ఉన్న విధంగా ఉండబోతుందని నాతో చెప్పారు.

ఇపుడు మీరు మా ముందుపెట్టే చిత్రానికి, అప్పటిదానికి పోలికలేదు. "కాబట్టి ఎందువల్లనో, ఎక్కడనో, ఏదో అడ్డు పడింది. అదెవరికీ తెలియదు. తన స్వప్రతిభావిశేష ప్రదర్శనానికి" పేరు ప్రఖ్యాతులను, మొదట తనుహద్దుమీరి వాగ్దానము లిచ్చాడనీ, అందువల్ల బ్రిటిషు మంత్రివర్గము నుంచి మధ్యలో హెచ్చరికలు వచ్చాయని కొందరు వాదించవచ్చు. కాని దీనికి సమాధానంగా సర్ స్టాఫర్డు క్రిప్సు తన సహచరుల భావములను, సూచనలను గ్రహించలేనంతవాడా అని అనవచ్చును. రాయబార భగ్నానికి కారకులెవరయినా సర్ క్రెయిక్‌గారి ఉపన్యాసముల వంటివి భారత సమస్య పరిష్కారమును క్లిష్ట మొనర్చునేగాని పరిష్కారమునకు సహాయకారి గావు.

ఇటలీ యుద్ధం

1-వ పేజీ తరువాయి

టలై మధ్యాహ్నం చాలసేపువరకు తిరుగుదాడులు సాగించుచుండిరి. టాంకులనుగూడ ఉపయోగించిరి కాని ప్రయోజనం లేక చాలగోల్పోయిరి. టోఫోగ్రామానికి ఈశాన్యంగా నున్న జర్మను సేనలపై బ్రిటిషువారు గుండ్లవర్షం కురిపించిరి.

మూడు క్రూయిజరు నౌకల పెట్రాసినా జేయుదును, గీటాగల్ఫునందున్న దీవులపై మూడురోజులనుండి ఫిరంగులు ప్రేల్చుచుండెనని విషీరేడియో ప్రకటించెను.

శుక్రవారంరాత్రి 8 గంటలకు సేనలు దిగుట ప్రారంభమయ్యెను. మొదట శత్రునిరోధం లేనుండెను. ఈదాడి రోమునగరమును వశము చేసుకొనుటకు ఎంతయు తోడ్పడగలదు. ఇటలీలోను జర్మను సేనల రాధారీ మార్గాలకు గొప్ప నిరోధల కలిగించునని పైనికవిమర్శకు డనెను.

నిన్నరాత్రి ఆడీరమునే టిటారియో వద్దకు, రోవు ఉత్తరభాగమునందు మిత్రవిమానాలు బాంబులువేసినవి.

రోము మార్గాల నిరోధం

సేనలు దిగుటకు ముందు ఇటలీయుద్ధరంగములన్నింటియందు తీవ్రమగు విమానదాడి జరిగెను — ముఖ్యంగా రోమునగరప్రాంతమున. అందువలన జర్మను విమానాశ్రయములు గుయిడోనీ మూతప్పక్కిన్న వన్నియు నిరుపయోగ మయినవి. అని రోమునకి 3 మైళ్ల దూరములో నుంది. జర్మను విమానాలు నేల దిగరాదని సర్దులు, సెంటోసిల్లి పాలములం దుంచబడెను. జర్మను ఫైటరు విమానాలన్నియు త్రోత్తస్థలాలకు గొంపోయిరి.

ఈలోగా సెవాలియానుండి సముద్ర తీరంవరకు 30 మైళ్ల యందున్న జర్మను సైనిక స్థానాలన్నింటిపైన్ వ సేన దాడి కొనసాగించెను.

దక్షిణమున ఫిటర్నోనుండి బ్రిటిషుసేనలు గారిగ్లియానో నదిప్రాంతాన రెండు మైళ్లు ముందుకి పడమరకుపోయి ట్రిమాంసోలి గ్రామం ఆక్రమించుకొన్నవి. ఈప్రాంతాన యిప్పటికి బ్రిటిషువారు 450 జర్మను ఖైదీలను వశం చేసుకొనిరి.

దాపిడోనది దాటుట

అమెరికనుసేవలు కాసినో ప్రాంతమునందు రాపిడోనదిని దాటినని జర్మనులనిరోధమును అణచివేసిరి. ఇపుడు వారేర్పరచుకొన్న అగ్రస్థానం రోమునగరానికి పోయేరోడునకు 24 మైళ్లు దూరంగా కాసినోకు దక్షిణంగా సాను ఆంజిలోవద్ద గలదు.

ఉత్తరరంగమున ఫ్రెంచిసేనలు మాంటి క్రాసినుండి ముందుకి పోయి జర్మనులను తరిమివేసి రెండుకొండ లాక్రమించినవి.

కలకత్తా సంపాదకునకు శిక్ష

రాష్ట్రప్రభుత్వ ఉత్తరువును ధిక్కరించినందుకు

కలకత్తా, జనవరి 22:—

వంగరాష్ట్ర దైనికపత్రిక 'నవయుగ' సంయుక్త సంపాదకులు మౌలానా అహమ్మద్ అలీ ముద్రాపకులు, ప్రకాశకులు అవార్ రహమాన్‌గార్లను 102 రూపాయిలు జరిమానా చెల్లించవలసిందనీ లేదా ఒకనెల కఠిన కారాగారవాసం అనుభవించమనీ, కలకత్తా ప్రధాన రాజధాని మేజస్ట్రేటు ఉత్తరువు చేసినారు. ఇండియా రక్షణ నిబంధనల ననుసరించి బెంగాల్ ప్రభుత్వం గత అక్టోబరు 8 న చేసిన ఉత్తరువులకు భిన్నంగా అసెం 12 వ తేదీన ఆ పత్రికలో సంపాదకీయవ్యాసం వ్రాసినందుకు వీరిపై కేసుపెట్టారు. మూడవ ముద్దాయి కాజీనజరుల్‌లామ్, పత్రిక మరో సంయుక్త సంపాదకులు నిర్దోషని మేజస్ట్రేటు ఈ తీర్పులో చెప్పారు.

ఇంగ్లీషుభాష అవసరము

బెంగుళూరు, జనవరి 22:—

సేషనలుస్కూలు రజతోత్సవము ప్రారంభిస్తూ మాతృభాషలో విద్య నేర్పబలెననే సిద్ధాంతము ఆవరణలోకి వచ్చినప్పటికి ఇంగ్లీషుభాషకు ప్రస్తుతం విద్యావిధానంలో ఉన్న ప్రాముఖ్యత అలాగే ఉండాలనీ, ఇంగ్లీషుభాష ప్రపంచభాషగా ఏర్పడగలదనీ ఈ మధ్య యుద్ధస్థితి బలపరుస్తున్నదని, రై. హో. బి. ఎస్. శ్రీనివాసశాస్త్రిగారనిరి.

శివసేన పీరోగ్న ప్రాంతమున గస్తీ దర్యలు జరుపుచున్నది. శివసేన దళములు మాంటిమెగోరీవద్ద వాంగ్రో గ్రామం వశంచేసుకొన్నది.

పడమటి తీరాన దిగిన సేనలు కొన్ని అగ్రస్థానములు నేర్పరచుకొని ముందుకి సాగుచున్నవి. ఇపుడు జర్మనులు రోమునగరానికి ఎట్టి సరకులు సంపలేలేకుండా రోము-పిసా ఫ్లారెన్సులకు త్రికోణంగానుండు మార్గము లన్నింటిపై మిత్రవిమానాలు రాత్రిపగళ్లు దాడులు జేయుచున్నవి.

ఈ దాడియందు పాల్గొన్న బ్రిటిషు అమెరికను, గ్రీకు, ఫ్రెంచినౌకాశ్రయములకు నాయకుడుగా అడ్మిరలు లాసీగారు (అమెరికా) గలరు. సేవలను తీరాన దింపిన నౌకలకు నాయకుడుగ అడ్మిరలటూరు బ్రిడ్జిగారుండిరి.

జర్మనుతో విడిసంధి గొడవలు

ఈవారం విచిత్రమైన సంఘటనలకేకం జరిగాయి. రష్యారంగంలో సోవియటుసేనలు లెనిన్‌గ్రాదు రంగంలో సాధించిన అద్భుతవిజయములు, ఇటలీ పశ్చిమతీరంలో ఆంగ్లో-అమెరికనుబలములు రోము నగరమునకు సమీపమున దిగటం, యుద్ధవ్యూహదృష్టితో చూస్తే అత్యంతధైర్యసాహసములతో కూడిన చర్యలనడానికి కేమీ సందేహం లేదు. కాని, వీనికంటెగూడ, బ్రిటను విడిసంధికొరకు జర్మనీతో రాయబారాలు సాగిస్తున్నదని మాస్కోలోని ప్రవ్దాపత్రిక ఆరోపించడం, అమెరికాలో ఒకపక్షమువారిపై రష్యనుప్రతికూలప్రచారారోపణలు గావించటం, పోలండువ్యవహారమున సోవియటు ప్రభుత్వ ప్రతికూలవైఖరి, పైరుతి పసిఫిక్‌దీవులలో ఆధిపత్యాన్నిగురించి ఆస్ట్రేలియా న్యూజిలాండు ప్రభుత్వాలు గావించుకొనిన ఒడంబడిక చాలవిచిత్రమైన పనులకు సందియంలేదు.

విజయ ప్రస్థానము

రష్యాయందు సోవియటుసేనలు గతవారాంతమున, మాస్కోకు పశ్చిమరంగమున నుజీర్‌ను ఆక్రమించుకొని, బాల్టికురాష్ట్రముల సమీపించుకుంటూండెను; దక్షిణరంగమున ఒడెస్సా-వార్సా రైలుమార్గమును ఛేదించుటకు ప్రయత్నించుచుండెను. క్రిమియాయందు కర్చిప్రాంతమున సోవియటులు శత్రుస్థావరములపై తీవ్రముగ దాడుల సాగించుచుండెను. దక్షిణప్రాంతములలో తమసేనల నుపసంహరించుకొనుటకు వ్యవధిని కల్పించుకొనుటకు గాను, జర్మనులు తీవ్రముగ ప్రతిఘటించుచుండుననియు, ఈ సమయమునసే సోవియటులు, ఉత్తరాగ్రమునను న్న లెనిన్‌గ్రాదు ప్రాంతమున శత్రులపై దాడి సాగింపవచ్చుననియు నే నిదివరకు సూచించియుండుటని. దక్షిణరష్యాలో అటులనే జర్మనుప్రతిఘటన తీవ్రమైనది అయినను, సోవియటుసేనలు బగ్‌నదిని దాటగల్గినవి. అచటనుండి రుమేనియా సరిహద్దుల సమీపించుట కింకను అత్యంత దారుణ పోరాటములకు సిద్ధపడవలసి యున్నను, సోవియటుసేనలు తమ లక్ష్యములచేరుటకిక నెక్కువ కాలము పట్టునని తోచదు. అనుకొనినటులనే లెనిన్‌గ్రాదు ప్రాంతమున సోవియటుసేన లీవారము విజయప్రస్థానమును ప్రారంభించి నవోగరాడ్‌ను ఆక్రమించినవి. లెనిన్‌గ్రాదునకు దక్షిణమునను పశ్చిమమునను గూడ 30 మైళ్లు పురోగమించెను. ఈప్రాంతమున నిలుచుటవలన జర్మనులకు గల్గులాభ మెద్దియును లేదు. మధ్యరంగమున పోలండులోనికిని, దానికి కొంచె ముత్తరముగ బాల్టికురాష్ట్రసరిహద్దులపైనుకును చొచ్చుకొని పోవుచున్న రష్యనుసేనలు ఉత్తరదిశగ తిరిగి విజృంభించి బాల్టికు తీరమును చేరుచో, లెనిన్‌గ్రాదు ప్రాంతపు జర్మనుసేనలస్థితి విషమమగును. అందుచే లెనిన్‌గ్రాదురంగమున, వీలనుబట్టి పోరాడుచు వెనుకకు ఉపసంహరించుకొనుటే లాభకరము. కనుక ఈరంగమున అచిరకాలములోనే సోవియటుసేనలు పాత రష్యనుపాలి మేరల నాక్రమించుకొనుటయే గాక బాల్టికురాష్ట్రముల గూడ ప్రవేశించవచ్చును.

తలవని తలంపుగా దెబ్బ

ఇటలీయందు మిత్రసేనల పురోగమనము, ఈవారముగూడ చాలమందముగనే యున్నదని చెప్పకతప్పదు. ఇప్పటివలె, దక్షిణమునుండి ఉత్తరముగ భూమార్గమున శత్రువుల జయకరు కొట్టుకొనుచు పోవు టాక్టిటేమే మార్గమగుపెడల, దారుణమగునష్టముల ననుభవించి కొన్ని నెలలకుగాని, రోమునగరమును చేరజాలమని మిత్రనాయకులు తెలుసుకొని, నిన్నటిదినమున, ఆకస్మికముగ రోమునగరమునకు దక్షిణముగ 37 మైళ్ల దూరమున తమబలముల దింపిరి ఇతరకీడాడి జయప్రదముగనే సాగెనయు, సెట్టూర్నో లేవును మిత్రసేన లాక్రమించుకొనెననియు శత్రువులుగూడ తెలుపుచున్నారు. మిత్రబలము లిచట బలముచిక్కించుకొనునెడల, రోమునగరమును సమీపించుట కనుకొనినంతకాలము పట్టదు. మిత్రబలము లిపుడు దిగినతావు పడమటితీరమున ప్రస్తుత ముభయపక్షములను పోరాడుచున్న రంగమునకును 50 మైళ్లు ఎగువన నున్నది అందుచే జర్మను లీరంగమున వదలి సాధ్యమైనంతత్వరలో రోముప్రాంతమున కుపసంహరించుకొనవలసి యుండును. తలవని తలంపుగా, మిత్రబలములు తీసిన ఈదెబ్బనుండి జర్మనుసేనాను లేవిధముగ బయటపడగలరో చూడవలసి యున్నది

త్రికరణశుద్ధిగల ఏకీభావం!

యుద్ధరంగములయందు మిత్రమండలి సాధించిన పై విజయములు అద్భుతమనవైనను, రాజకీయరంగమున సంభవించిన సంఘటనలు మిత్రమండలికి గొప్ప దెబ్బయే యనుటకు సందియములేదు. వీనిలో మొదటిది పోలండు-రష్యాల వివాదము. పోలండునకు తా మొప్పగదలచిన సరిహద్దులగురించి సోవియటు ప్రభుత్వము గతవార మొక ప్రకటన గావించెను. 1919 లో కర్జను ప్రభువు నూతనించిన సరిహద్దులను అంగీకరించుటకు రష్యా సిద్ధముగ నున్నదని దాని సారాంశము. బ్రిటనునందలి పోలండు ప్రభుత్వ మాటూచనకు సమాధాన మొసగుచు, దాని నంగీకరించునదియు లేనిదియు స్పష్టముగ దెలుపక, పోలండు - రష్యా సరిహద్దు వివాదమును అమెరికా బ్రిటను పోలండు, రష్యా ప్రతినిధులుగల సమావేశమున చర్చించి నిర్ణయించుకొనవచ్చునని ప్రకటించెను. ఈ వివాదమున ఉభయులకు మధ్యస్థ మొనర్చి సమాధానము కుదుర్చుటకు తాము సిద్ధముగనుంటిమని అమెరికా ప్రభుత్వము మాస్కోయందలి తమ రాయబారిద్వారా సోవియటు ప్రభుత్వమునకు తెలియజేసెను. సోవియటు ప్రభుత్వ మామధ్యస్థత్వమును సంగీకరింపలేదు సరిగదా, బ్రిటనునందలి పోలిషుప్రభుత్వముతో తామెట్టి రాయబారములను పెట్టుకొనదలచ లేదనియు, బ్రిటను అమెరికా లీవిషయమును ముఖ్యముగ గుర్తింపలేనివియు ప్రకటించెను. బ్రిటను అమెరికా రష్యాలకు పరస్పరము నమ్మకము లేదనుభావము దీనిచే ప్రపంచమున వ్యాపించుట కవకాశ మేర్పడునుచలదు. బాల్టికురాష్ట్రములు, బాల్కనులనురించి రష్యా-బ్రిటను అమెరికాలకు ఏకీభావము గుదురనియెడల, జర్మనీని శిథిలమొర్చిన పిమ్మట ఐరోపాదేశములలో నెవరి కెంతపలుకుబడియుండవలె ననువిషయమున నీ మూడురాజ్యములకును ఏకీభావ మగల్గుట దుస్సాధ్యము. ఆవిషయము లేనిచో, జర్మనీనిశిథిలమొనర్చు యుద్ధకార్యక్రమమున నీమూడు దేశములకును త్రికరణశుద్ధిగల ఏకీభావ మేర్పడుట అసంభవము.

ప్రవ్దా కథ

బ్రిటను జర్మనీతో విడిసంధికై ప్రయత్నించుచున్నదని ప్రవ్దా పత్రిక ప్రకటించిన 'కథ' వలన బ్రిటను అమెరికాలను రష్యను లెటుల అనుమానించుచున్నారో తెల్లడిగాగలదు. జర్మను విదేశాంగమంత్రియగు వాన్‌రిబన్‌ట్రాపును, బ్రిటిషు రాజకీయ నాయకులిద్దరు రహస్యముగ గలసుకొని, విడిసంధిమరతులను గురించి చర్చించిరని ప్రవ్దా పత్రికయందలి వార్త. దీనిని, కియిరోనగరము (ఈజిప్టు)నందు ప్రవ్దాపత్రికయొక్క ప్రత్యేకవిలేఖరి పంపెను. ఈవార్తను చూచిన తోడనే "శుద్ధాబద్ధము" అని బ్రిటిషువిదేశాంగ కార్యాలయమువారు ప్రకటించిరి. 'ఇది వాటు చాలచిత్రముగ నున్నది' అని అమెరికా ప్రభుత్వాధ్యక్షుడగు రూజ్వెల్టుగారనిరి. తఖండనను ప్రవ్దాయును ఇతర రష్యనుపత్రికలును ప్రకటించెనుగాని, ఆప్రకటించిన విధమును మాచినచో, సదరు ఖండనను ఆపత్రికలు విశ్వసించినటులు గనుపింపదు. మాస్కోయందలి బ్రిటిషురాయబారి, సోవియటు ప్రభుత్వాధికారుల కలసుకొని సంభాషించెను. కాని ఇంతవరకును సోవియటు ప్రభుత్వము తానీ కథను విశ్వసించుట లేదని ప్రకటింపలేదు. సోవియటు ప్రభుత్వమునకు బ్రిటను అమెరికాల ఎడల నేమాత్రము విశ్వాసములున్నను, అట్టి ప్రకటనను గావించి యుండవలసినది.

మరింత చిత్రము

ప్రవ్దాపత్రిక ప్రకటించిన కథయందలి నిజానిజములు కాలక్రమమున చరిత్రకారులు చెప్పగలరేగాని ఇపుడు చెప్పుటకు వీలు లేదు. కాని ప్రస్తుతము అందలి నిజానిజములతో ప్రసక్తిగూడలేదు. ప్రవ్దాపత్రిక సోవియటు ప్రభుత్వపక్షపు అభిప్రాయముల నెల్లడించుట కుద్దేశింపబడినది. అందుచే, ఇట్టివార్త, సోవియటుప్రభుత్వపు అనుమతి నందినమీమ్మట గాని ప్రకటింపబడి యుండుట అసంభవము. కనుక సోవియటుప్రభుత్వము నీకథను విశ్వసించిగాని, లేక, అవ్యక్తముగ సుద్దేశించిగాని ఈ కథను ప్రకటింపచేసినదని భావింపవలసియున్నది. బ్రిటను అమెరికాల యెడల సోవియటు రష్యాకు ఇట్టి అవిశ్వాస మేర్పడుట, విచిత్రము. అందును తెహరాన్ యందు రూజ్వెల్టు - చర్చిలు - స్టాలిన్‌లు ముగ్గురును సమావేశమై అన్నివిషయములయందును ఏకీభావము కుదుర్చుకొంటి మని ప్రకటించినపిమ్మట నిట్టి అనుమానము లింకను నిలిచియుండుట మరింత విచిత్రము.

రష్యన్ పత్రికల ఆరోపణ

ఇదియే గాదు, సోవియటు పత్రికలు అమెరికాలో విండెల్‌విల్కీ పైనను, మరికొందరు నాయకులపైనను పత్రికలపైనను గావించుచున్న ఆరోపణలును, తీవ్రవిమర్శలునుగూడ వింతగొలుపుచున్నవి. కొన్ని అమెరికను పత్రికలను నాయకులను పేర్కొని వీరి వ్రాతలు-జర్మనీపైనాకాక, సోవియట్ రష్యాపై యుద్ధము సాగించుచున్నదనియు, వారు రాబోవు ఎన్నికలలో రూజ్వెల్టు నోడించుట కిట్టి ప్రచారము సాగించుచుండి రనియు రష్యను పత్రికలారోపించెను.

సహజం

ఇతర దేశముల వ్యవహారములగురించి బహిరంగముగ ఇట్టి విమర్శలు, సాగించుట అంతర్జాతీయమర్యాదలకు విరుద్ధము. దీనివలన సోవియటుప్రభుత్వమును పత్రికలును ఈవిమర్శలద్వారా, అమెరికాదేశీయ రాజకీయములయందును, విదేశాంగవిధాన నిర్ణయమునందును జోక్యముగల్గించుకొనుచుండిరని అమెరికనులు భావించి అసహ్యించుకొనుట సహజము.

అనుమానాలకు కారణము

ఈవ్యవలవలన, సోవియటురష్యాయెడల బ్రిటను అమెరికాలలో సద్భావము మరింత దూరమగుట నిశ్చయము. ఆవిషయము సోవియటునాయకులకుగూడ తెలియనిదిగాదు. అట్టిచో, బ్రిటను అమెరికాలయెడల నారిట్టివ్యగ్రమగు విధానము నేల అవలంబించుచున్నారు? అను ప్రశ్నలు బయలుదేరును. వీనికి సమాధానము చెప్పుట కష్టము. కాని, ఈవిధముగ బ్రిటను అమెరికాల కాగ్రహముగల్గించియు, ఆదేశములే ముందుగ విడిసంధికి ప్రయత్నించెనని ఆరోపించియు, జర్మనీతో తాముగూడ ఏదో యొకవిధమగు సంధిని కుదుర్చుకొనుటకుద్దేశము సోవియటునాయకుల కేమైనున్నదా, ఇపుడేఇంతవ్యగ్రముగ వ్యవహరించుచున్న సోవియటు రష్యా, జర్మనీ పూర్తిగ శిథిలమైనచో-ఐరోపాయందంతటను తన ఆధిపత్యమును నెలకొల్పుకొను ననుభయము బ్రిటను అమెరికాలలో వ్యాపించదా? అట్టిస్థితిని తప్పించుటకు జర్మనీతో గౌరవప్రదమగు సంధియే ఉత్తమమని భావించువారిసంఖ్య అధికముగాదా? రష్యా - బ్రిటను-అమెరికను విభేదము లిట్టి అనుమానముల కన్నిటికో కారణమగుచున్నది.

ఇంగ్లాండు ఫ్యాక్టరీలో ప్రేలుడు

7

మీ కేశములను కాపాడుకునే సాధనము

మీ కేశాలను కాపాడుకునే సాధనం మీ చేతుల్లోనే వున్నది...అది ఏంతో సులభం, మీ కేశ సౌందర్యాన్ని కాపాడుకొనేటందుకు యెంతో సహాయకారిగా నుండును.

... ఒక్క సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

అంతపని చేస్తుంది...మరపునకురాదు...దాని అపూర్వమైన సువాసన దాని పేరు వలె మనోహరంగా వుంటుంది. ఉచిత శాంపిలుకు రు 0-0-9 స్టాంపులు పంపుకొనుడు. ప్రతి చోట అమ్మబడును. సోల్ ఏజంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. B

ఉచితము

ఏభాషలోనైనా, వైద్యము, హోకియు, డాక్టరుగా అనుభవముగాని, నేర్చుకొనవ అవసరిగాని యుండి తగుయోగ్యతాపత్రములు లేని యిబ్బందిగలవారు యింటిలోకూర్చుండియే తమయోగ్యతకు తగిన సర్టిఫికేట్లు బడసే పద్ధతి ఉచితముగా తెలిపెదము. మేమున్ను అందరివంటివారలవలనే యిచ్చెదమని ఉపేక్షించక నేడే యొక కార్డు వ్రాసి మేలుపొందుడు.

భృగునాడినిలయం,
ఆత్మకూర్ పోస్టు (కర్నూలు జిల్లా)

లక్ష్మీ బ్రాండు
(రజిస్టర్డు)

ఖమా అయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును

అమీచంద్ శోభాచంద్, P. T. Madras.

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. వెల్లగా ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా

యౌవనము

మలబద్ధకము, స్వప్నస్ఖలితము పోతి మదన మంజరి మాత్రలు శ్రేష్ఠ స్త్రీ బాధకం. వాడు పుష్టివృద్ధిపరచి ఉత్సాహంచేయగలదు. డబ్బి రూ 1 మదనమంజరి ఫార్మసీ, 184 కోనాలబారు, మద్రాసు

కావలి పట్టణం:—భవలక్ష్మి అండు కో, మెయిన్‌రోడ్డు.
బెజవాడ:—శ్రీనివాస్ మెడికల్ స్టోర్సు పార్కురోడ్.
తాడికొండ.—నేటివ్ డాక్టరు పానాలగారు.
బళ్లారి:—ఇ. యస్. కృష్ణమ్యాగర్లపల్లిబజారు.
తిరుపతి—తిలింగ్ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్డు.
ఉరవకొండ—గట్టు నారాయణప్ప అండ్ సన్సు

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి

సుందరి ఎలిగ్ జిర్
SUNDARI ELIXIR

ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.

ఇమిట్టు అందరివద్ద దొరుకును

K. S. Mehta & Co, Madras.

హైదరాబాదు ఏజంట్లు:
సెంట్రల్ మెడికల్ స్టోర్సు, సికిందరాబాదు.

సులభమార్గము
దగ్గు, ఆయాసము
నివారించుకొనుటకు

కాశ్మీర్
ఒక్కటే

శ్రీ రామ ఫార్మసీ,
రాజమహేంద్రవరము.

జాతీయ విద్యాభివృద్ధి

కేంద్ర విద్యా సలహా సంఘంవారి స్కీం

బొంబాయి, జనవరి 20:—

జాతీయ విద్యాభివృద్ధికి 61 కోట్ల స్కీమును కేంద్ర విద్యాసలహా సంఘము వారు రూపొందించినది. ఇది రాష్ట్రప్రతినిధి కార్యదర్శులుచేసిన యుద్ధానంతర పథకమును కమిటీ ఖరారుచేసి సంపర్పబడును. కార్యక్రమము నవ ప్రణాళిక ప్రకారము రూపొందించబడినది. కొంతి ప్రాతిపదిక విద్యకు సంబంధించి కొంత ప్రాతిపదిక విద్యకు ప్రణాళికలు చేయుచున్నవి. కొంత రిగల పాఠశాలలు ఉన్నవి పాఠశాలలోను, పాఠశాలలోను విద్యాభివృద్ధికి అవకాశము కలుగజేయుచున్నది. ప్రాథమిక విద్యకు కార్మికశాలలలో శిక్షణ యివ కు ప్రణాళిక చేయుచున్నది.

సంవత్సరానికి 5 సం॥ లో 10 కోట్ల రూ పాఠశాలలు పెంచుట ఉద్దేశమనియు, 10 సం॥ లో 23 కోట్లకు పెరుగునట్లు 20 సం॥ లో 61 కోట్లకు పెరుగునట్లును అంచనా వేయబడినది.

నిర్బంధవిద్య

6-14 సం॥ లోపు బాలురకు నిర్బంధము గా విద్య చెప్పుటకు బోర్డులారు నిర్ణయించి, దాని అంతర్వ్యవస్థ విద్యాలయపోర్డువారి సంప్రదించి 5 సంవత్సర బాలురకు పాఠశాలలకు పంపుటకు ప్రణాళిక వేయవలెనని యుద్ధానంతరం నిర్ణయించిరి.

మరి విద్య నిమిత్తమై పథకాలు విచారించిరి. కొంత మంది మరి విద్య ప్రాముఖ్యతను తెలియజేసిరి. ఏకోపాధ్యాయ మతియువారికి విద్య చెప్పు పాఠశాలలు ప్రభుత్వమువారి మదతులను, ప్రోత్సాహములను అందించుచో జాతీయవిద్యా విధానములో వంతపాలు గా నుండునని పథకవారు స్పష్టము చేసిరి. దీనను మతి విద్య విషయమై విచారించుటకు పథకవారు ఉపసంఘము నేర్పరుప నిశ్చయించిరి.

విశ్వవిద్యాలయ విద్య

విశ్వవిద్యాలయములకు గ్రాంట్లిచ్చుటకు ఒక కేంద్రసంస్థ యుండవలసినదనియు, ప్రభుత్వమువారు గ్రాంట్లు నిచ్చుటకు బోర్డు వారు నిర్ణయించిరి.

పథకవారు సాంకేతిక విద్య విషయమై విచారించి, శాస్త్రవిద్యతోబాటు బాలురకు కర్మాగారములలో శిక్షణ మొదలుపెట్టవలెనని నిర్ణయించిరి.

వ్యవసాయవిద్య విషయమై పథకములో ప్రస్తావించలేదు. త్వరలో ఈ విషయమును వ్యవసాయ నిపుణులతో నాలోచించి విచారించుటకు పథకవారు నిశ్చయించిరి.

ఆంధ్రవిజ్ఞానసమితి

మద్రాసు, జనవరి 22:—

మొన్న సాయంకాలం 8 గంటలకు ఆంధ్రవిజ్ఞానసమితిభవనమున విజ్ఞానమహోత్సవముల వారోత్సవములో పాల్గొని ఉత్తీర్ణులైన వారికి శ్రీయుత వి. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను బహుమానములు బహుకరింపబడినవి.

విజ్ఞాన మహోత్సవములు జయప్రదంగా జరుగుటకు కృషిచేసిన శ్రీ శ్రీ జయపురం మహారాజవారు రు 100 పారితోషికమును పంపియున్నారు. ఆ పారితోషికముతో చిత్రకారులకు రజతపతకములను బహుమాన పత్రములను సమర్పించబడెను. శ్రీ టి. వి. ఆర్. దాసుగారు, కె. శ్రీనివాసులుగారు, బి. మునిరంగారు, యస్. మహారాణాగారు, సి. గోపాలస్వామిగారు, పి. రంగస్వామిగారు, కె. రామలింగేశ్వరరావుగారు, ఏ. పైడిగారు, సి. రామానుజంగారు, గిరి సుబ్బరామనారాయణగారు బహుమానములను పొందిరి.

అక్టోబరు నెలలో జరిగిన రత్నపాంచాలికా నాటకములలో పాల్గొన్న శ్రీమతి జి. ఎ. కమలాదేవిగారికి శ్రీ యన్. వి. కె. పాంబశివరావు డాక్టరు జి. సీతాపతి గార్లకు శ్రీ పిఠాపురం మహారాజావారు పంపియున్నారు బహుమానములు బహుకరించిరి.

తరువాత ఏకపాత్రాభినయం పోటీలో పాల్గొన్న శ్రీ యన్. వి. ఆర్. పాంబశివరావు; జి. శ్రీరామమూర్తిగార్లకు శ్రీ రాజా వరప్రసాదరావుగారు, శ్రీ పి. వి. రాజమన్నారుగార్లు ఒకొక్క బి రాశముతో రజతపాత్రలను బహుమానము చేసిరి.

అధ్యక్షులు శ్రీ కాపుసంబ్రారెడ్డిగారు ప్రసంగిస్తూ యిట్టి విజ్ఞానమహోత్సవములకు మరలా ఆంధ్రులు తగినంత ప్రోత్సాహము చేయవలెనని కోరిరి.

శ్రీయుత జి. కమలాదేవి, జి. జి. కమలాదేవిగార్లు పాల్గొనిరి.

శ్రీ కె. శ్రీరామమూర్తి కార్యదర్శిగారి అభినందనములతో సభ ముగిసినది.

బాంకింగు అభివృద్ధి అవకాశములు

సర్ జేకముఖుగారి సూచనలు

బొంబాయి, జనవరి 22:—

సర్ సి. జేకముఖుగారు, రిజర్వుబ్యాంకు గవర్నరు, నివేదికలో కాలేజి, బాంకింగు సంఘ వార్షిక సమావేశమునం దుపన్యసించుచు, భారతదేశమున బాంకు వ్యాపారానికి భారీ అభివృద్ధి సూచనలు చాలా కలవని అన్నారు.

